

# సంక్షేమంలో సువర్ణాధ్యాయం

ఎనిమిదేండ్ల ప్రగతి ప్రస్థానం






## సంక్షేమంలో నంబర్ వన్

- వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.2016, దివ్యాంగులకు రూ.3016, బీడీ కార్మికులకు, బోదకాలు బాధితులకు రూ.2016 చొప్పున ఆసరా పెన్షన్లను ప్రతినెలా అందిస్తున్న ఏకైక రాష్ట్రం
- రాష్ట్ర వ్యాప్తంగా 36.32 లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందుతున్నాయి
- కల్యాణలక్ష్మి / షాదీ ముబారక్ ద్వారా పేద ఆడపిల్ల పెండ్లి ఖర్చుల కోసం రూ.1,00,116 అందిస్తున్న ఏకైక రాష్ట్రం.
- ఇప్పటి వరకు 11,44,000 మంది ఆడపిల్లలకు లబ్ది చేకూరింది

## పేదల ఆత్మగౌరవ నివాసాలు

- పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉచితంగా నిర్మించి ఇస్తున్న ఏకైక రాష్ట్రం. స్వంతస్థలం కలిగిన వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు దశలవారీగా మంజూరు చేస్తున్నది.



ఎనిమిదేండ్ల ప్రగతి ప్రస్థానం



## వృత్తి పనుల వారికి ప్రోత్సాహం

- ప్రభుత్వం గొల్లకుర్మలకు భారీ ఎత్తున గొర్రెల పంపిణీ చేస్తున్నది. రూ.11 వేల కోట్లతో 7.3 లక్షల యూనిట్ల పంపిణీ లక్ష్యంగా నిర్ణయించింది
- మత్స్యకారుల కోసం అన్ని జలాశయాల్లో చేపల పెంపకం చేపట్టింది. ఇప్పటివరకూ 10.17 లక్షల మందికి రూ.305 కోట్లతో చేపపిల్లలు పంపిణీ చేసింది. ఎనిమిదేళ్ళలో రూ.25,782 కోట్ల మత్స్య సంపద సృష్టించబడింది
- గౌడ సోదరుల సంక్షేమం కోసం హైదరాబాద్ లో మూసేసిన కల్లు దుకాణాలను పునరుద్ధరించింది. పాతబకాయిలతో సహా చెట్ల పన్నును రద్దుచేసింది. మద్యం దుకాణాల లైసెన్సుల్లో 15% రిజర్వేషన్ ఇచ్చింది.
- నేతన్నలకు రూ.5 లక్షల బీమా కల్పిస్తూ ప్రీమియం చెల్లించాలని నిర్ణయించింది. నూలు రసాయనాల పై 50% సబ్సిడీ ఇస్తున్నది.
- సర్వమతాలను గౌరవిస్తూ బతుకమ్మ, బోనాలు, రంజాన్, క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహిస్తున్నది. నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నది. ఇమాం, మౌజమ్‌ల కు రూ. 5 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నది.
- అన్ని సామాజిక వర్గాలకు హైదరాబాద్‌లో కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నది.
- ప్రభుత్వ ఉద్యోగాల్లో 95% స్థానికులకే ఇస్తున్న ఏకైక రాష్ట్రం . 8 సం.లలో 1 లక్షా 33 వేల ఉద్యోగాలు భర్తీ చేసి, ప్రస్తుతం ప్రభుత్వం మరో లక్ష ఉద్యోగాల నియామకం చేపట్టింది.

## దేశానికే దిక్సూచి దళితబంధు

**దళితుల స్వావలంబన, సమగ్ర అభ్యున్నతి లక్ష్యంగా ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకం. ప్రపంచంలోనే అతి పెద్ద నగదు బదిలీ పథకం.**

- ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు గ్రాంటుగా ఇస్తుంది. బ్యాంకు లింకేజీ లేదు.
- తిరిగి చెల్లించవలసిన అవసరం లేదు.
- అనుకోని ఆపదల నుండి లబ్ధిదారులను కాపాడేందుకు దళిత రక్షణ నిధి ఏర్పాటు చేసింది .
- ప్రభుత్వ లైసెన్సుల ద్వారా పొందే కాంట్రాక్టులు, వైన్ షాప్, తదితర వ్యాపారాలలో దళితులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నది. ఫలితంగా ఈ సంవత్సరం 262 వైన్ షాప్ లైసెన్సులు దళితులకు లభించాయి.
- 2021-22లో దాదాపు 40 వేల కుటుంబాలకు రూ.4 వేల కోట్ల లబ్ది చేకూరింది. 2022-23లో 1 లక్షా 75 వేల కుటుంబాలకు రూ.17,700 కోట్ల అందించనుంది.






## విద్యారంగంలో వినూత్న వికాసం

- దేశంలోనే 978 అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన ఏకైక రాష్ట్రం. వీటిలో 5 లక్షల మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతున్నది.
- ఒక్కో విద్యార్థి పై సాలీనా రూ.1 లక్ష 25 వేలు ఖర్చు చేస్తున్నది
- అన్ని రకాల విద్యాలయాల్లో, హాస్టళ్ళలో సన్నబియ్యంతో భోజనం పెడుతూ, ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు అందిస్తున్నది

## మన ఊరు - మన బడి

- ఈ కార్యక్రమం కింద రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధనతో పాటూ దశలవారీగా మౌలిక వసతుల కల్పన కోసం రూ.7,289 కోట్లు కేటాయించింది.



## అత్యుత్తమ వైద్యసేవలు

- హైదరాబాద్‌కు నలువైపులా టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటులో భాగంగా గచ్చిబౌలిలో ఆసుపత్రి సేవలందిస్తున్నది. అల్వాల్,సనత్ నగర్, ఎల్‌బీ నగర్‌లో త్వరలో ఏర్పాటవుతున్నాయి.
- ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తున్నది. వరంగల్‌లో హెల్త్ సిటీ ఏర్పాటులో భాగంగా రూ.1100 కోట్లతో 2వేల పడకలతో 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కొత్తగా నిర్మిస్తున్నది.
- 'కంటి వెలుగు' ద్వారా 1.5 కోట్ల మందికి కంటి పరీక్షలు చేసి, 41 లక్షల కంటి అద్దాలను పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం.
- హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలను ప్రభుత్వం మంజూరు చేసింది. 256 దవాఖానాలు ఇప్పటికే సేవలందిస్తున్నాయి.
- ప్రభుత్వ హాస్పిటళ్ళలో 56 వేల ఆక్సిజన్ బెడ్లు ఏర్పాటుచేసింది.
- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళకు ఆడశిశువైతే రూ.13 వేలు, మగశిశువైతే రూ.12 వేలతో పాటు, 16 వస్తువులున్న ప్రత్యేక కిట్ ను 'కెసిఆర్ కిట్' పథకం ద్వారా అందజేస్తున్నది
- ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 13 లక్షల 30 మందికి లబ్ది చేకూరింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య 30 నుండి 56 శాతానికి పెరిగింది.

# తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది

జారీ చేసిన వారు: కమీషనర్, పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# నేటినిజం సాహితీ కెరటాలు

E-mail : netinijam93@gmail.com website: www.netinijam.com

2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 2-6-2022





## చీమ - ఏనుగు
(కథ)

"ఎక్కడికి మిత్రమా? వడివడిగా వెళుతున్నావు?" అడిగింది ఏనుగు.

అందుకు చీమ మరొక్కసారి తన తలను నిమురుకుంటూ.. ఇక్కడకు కాస్త దూరంలో ఏదో స్వీటు పడి ఉందని నా మిత్రురాలు చెబితేనూ" బయలుదేరుతున్నాను అంది.

"ఆ! నువ్వు చూస్తే నా గోరంత కూడా లేవు. నీకెంతకావాలేంటి? ఏదో ఒకటి తిని బతకొచ్చుగా! అందుకోసం పరుగులు ఎందుకు?" అంది వ్యంగ్యంగా ఏనుగు.

" నాకయితే చాలు. మరి నా పిల్లలు? నా భర్త, వారందరికీ ఎవరు పెడతారు? వచ్చేది వానాకాలమాయె. నీకేం తెలుసు మా బాధలు" అని అడ్డంగా వస్తున్న ఏనుగును చూసి తప్పుకో నేను వెళ్ళాలి" అంది చిరాకుగా.

"అబ్బో! మీకే వస్తాయి కష్టాలన్నీ! మరీ విపరీతం మీరు. పెద్ద మీరే క్రమశిక్షణ పాటిస్తున్నట్లు ఫీలుంగు. పిసరంత తిండి కోసం క్యూ ఒకటి. సరే వెళ్ళు. మీ ఖర్మ" మీ జాతిని చూస్తేనే నాకు చిరాకు. చిటుక్కున కుట్టి దాక్కుంటారు. ఇంకోసారి నా ముందుకు రాకు. వచ్చావంటే ఒక్క తొక్కు తొక్కుతాను. అపుడు నువ్వు ఉండవు. నీ చుట్టాలు ఉండరు. అనుకుంటూ ఠీవీగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది ఏనుగు.

మరోసారి ఎదురుగా వస్తున్న నక్కను చూసి "ఎక్కడికి నక్క బావా? పరుగులు తీస్తున్నావు? మళ్ళీ ఏ కొంప ముంచుతున్నావు?" అంది నవ్వుతూ ఏనుగు.

" నవ్వు నవ్వు! నీకంతా ఆటలుగానే ఉంటాయిలే! మాకు కుటుంబాలుండవా? బాధలుండవా? అయినా ఇపుడు కొంపలు మేమే కాదు మీలో కూడా చాలా మంది ముంచుతున్నారు కదా? అడవుల్ని దాటి వెళ్ళి నగరాల్లో కనిపించినవారందరినీ భయపెట్టడం, రోడ్లమీద పరుగులు తీయడం లాంటివి మీరూ చేస్తున్నారుగా" అంది విసుక్కుంటూ నక్క.

"ఏం చేస్తాం? అడవులు ఉండటం లేదు. వేడి ఎక్కువైపోయింది. ఎక్కడా నీరు కనిపించడంలేదు. దాంతో ఎక్కడైనా నీళ్ళు దొరికితే తాగుదామనుకుని వెళితే ఏదో వారిని చంపేస్తున్నామనుకుంటూ మళ్ళీ బంధించి అడవిలోకి తరిమేస్తున్నారు. కనీసం అడవనే మాటే కానీ ఇక్కడ చెట్లు లేవే? వీటికి నీటి వసతి లేదు అనే ధ్యాసే ఉండదు ఈ మానవులకి", ఛీఛీ..అని బాధపడింది ఏనుగు. అంతలోనే అటే వెళుతున్న కోతుల గుంపులో ఒక కోతి వచ్చి అవునవును. ఏనుగు చెప్పేది నిజమే! మేము కూడా అడవులు లేక ఇంటి ఆవరణలో ఏదయినా ఉందేమో అని చూసి తినడానికి వెళితే ఏదో ఒకటి దొరికేది. ఇపుడేమో ఏకంగా ప్రతి ఇంటికి ఇనప గ్రిల్ ఒకటి వేసుకుని మాకు తినడానికే ఏదీ దొరక్కుండా కనీసం నీరు కూడా లేకుండా చేస్తున్నారు. నిజంగా ఎండాకాలం వస్తే నరకమే అనుకో నక్క మామా" అంది కోతి తన బిడ్డని పొట్టకు మరింత గట్టిగా అదుముకుంటూ...

మేమూ అంతేగా కుక్కల్లా ఇంటికి కావలి కాయలేము కదా? మీ స్థితే మాదీనూ. ఇక్కడెక్కడో నీరుందంటే సరే ఈ తపెళ్ళాలో తీసుకుని వెళ్ళి దాచుకుందామని బయలుదేరాను అంతే" అంది వడివడిగా వెళుతూ...

" నీరా? ఎక్కడా? ఉండు నేనూ వస్తాను. నేనూ వస్తాను అంటూ నక్క వెంట కోతి, ఏనుగు కూడా బయలుదేరాయి.

దారిలో రంగురంగుల పిట్టలు ఆనందంగా ఆకాశంలో విహరించడం చూసిన ఏనుగు "ఎంతయినా పక్షుల పని హాయి. ఎక్కడికి వెళ్ళాలన్నా నడకతో పనిలేదు. ఎగురుకుంటూ వెళ్లిపోవచ్చు. అంది, అవునవును అంటూ తలెత్తి గమనించిన కోతి అరెరె జరగండి.. జరగండి.. పక్షి నేల రాలిపోతోంది అని పక్కకు పరుగు తీసింది. కరెంటు షాక్ కొట్టిన కాకి నేలపై విగతజీవి అయ్యింది. తక్కిన కాకులన్నీ కావు కావు మంటూ ఒక్కసారిగా అరవటం మొదలు పెట్టాయి. దూరంనుండి గమనించిన ఏనుగు "చీమల్లోనూ, పక్షుల్లోనూ ఐక్యత ఉంది నక్కమామా! లేనిదల్లా మన జంతువుల్లోనే. ఆహారం దొరికితే అన్నింటికీ చేరవేస్తాయి చీమలు. ఒక్క పక్షి చనిపోతే వంద పక్షులు ఏడుస్తాయి. మనమూ ఉన్నాము ఎందుకూ? అందుకే మానవులు మనతో పోల్చుకుంటూ తిట్టుకుంటారు. అంది దిగులుగా.

"నువ్వేం బాధపడకు. ఏదో కాస్తంత లావుగా ఉంటే ఏనుగులా ఉన్నావు అనుకుంటారు. అల్లరి చేస్తే కోతిని తలుచుకుంటారు. నన్ను మాత్రం నక్క వేషాలు వేస్తున్నావు అని అంటారు. అసలు నా వేషమేమయినా కొత్తగా ఉంటుందా? అసలు మనుషుల వేషాలు, మోసాలు, జిత్తులు గమనించే మా పూర్వాశ్రమంలో ఎవరో వారిని అనుకరించారట. అప్పటినుండి అదే నిందను మేము మోస్తున్నాము. అందుకు నేనెంత బాధపడాలి?"అంది నక్క కోపంగా నీరెక్కడ అయిపోతాయో అనే భయంతో స్పీడుగా నడుస్తూ..

అంతలో గాండ్రు మని అరుపు వినిపించింది. "అమ్మో! అని భయంతో నక్క కోతి చెట్టుచాటున దాక్కున్నాయి. మరోసారి అదే అరుపు వినిపించింది. దాంతో మరింత బిగుసుకుపోయాయి. ఏనుగు మాత్రం గర్వంగా అక్కడే నిలబడింది. ఏమవుతుందో అనే ఆలోచనలో పడ్డాయి. ఉన్నట్లుండి కుందేలు నవ్వుకుంటూ ఎదురొచ్చింది భయపడ్డారా అనుకుంటూ భలే భలే అనుకుంటూ.

"నువ్వా? ఏంటో నీ నమ్మకం? అపుడెపుడో సింహాన్ని నీ తెలివితో చంపేసానని ఎప్పటికీ అలాగే జరుగుతుందనుకోకు !" అంది నక్క కోపంగా.

"అపుడెపుడో ఏంటి? ఎప్పటికీ మేమే తెలివయినవారం. అందుకే ఇపుడు అడవిలో జరుగుతున్న విషయం ఒకటి నేను తీసుకొచ్చాను. మీ కెవ్వరికీ ఇంకా తెలియలేదంటే నాకే సిగ్గుగా ఉంది అంది నక్క ముఖంలోకి చూస్తూ..

"సరే సరే ! నీకు పనేముంది? ఆకులు పువ్వులు తిని బతుకుతావు. మాకలా కాదుగా. మా పాట్లు మాకుంటాయి మరి. ఇంతకీ ఆ విషయం ఏమిటో చెప్పు అంది కోతి ముందుకు వచ్చి..

" చెబుతా చెబుతా! సింహం అడవిలో ఒక ప్రాంతాన్ని తనలాంటి వారికోసమే తయారు చేస్తోందిట. భయస్తులకు తావులేదట. తనలాగే అందరూ ధైర్యంగా ఉండాలని తన ఆలోచన" అంది అటూ ఇటూ తిరుగుతూ..

" అదేంటి? అందరూ ధైర్యస్తుల్ని పోగేసి ఏం చేస్తుందో?" అంది నక్క ఆలోచిస్తూ..

" అదే తన అరణ్యాన్ని తాను కాపాడుకోవాలనేది తన ఆలోచన అయిఉండచ్చు. ఎవరు పడితే వారు చెట్లను నరికేసి పోతుంటే చివరికి మన జాతి మనుగడకే ముప్పు వాటిల్లుతోందని గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లుంది. దీనికి ఏనుగు మామను సెక్రటరీని కూడా చేసింది" అంది ఏనుగు కేసి చూస్తూ..

తనని ధైర్యవంతురాలిగా నిర్ణయించినందుకు ఆనందపడుతూనే "అవునా? నాకావిషయం తెలియదే? ఎవరూ చెప్పనేలేదు. నిజమే! నా అంత ధైర్యం, తెగువ ఈ అరణ్యంలో ఎవరికున్నాయని? అంది గర్వంగా ఏనుగు.

" అలా అనుకోవడానికి ముందు మనమంతా సింహాన్ని కలవాలి. రండి. వెళదాం" అంది ముందుకు కదులుతూ కుందేలు.

" అమ్మో! ఇపుడు దానికి టిఫెన్ టైం. ఇపుడెళితే ఏకంగా చప్పరించేస్తుంది" అని వెనక్కు వెళ్ళింది కోతి.

"అదే ఆ భయమే వద్దు. వెళ్ళి ఎదుర్కుంటే సరిపోతుంది కదా? ఆ మాటకొస్తే నన్ను తినాలంటే తనకు ఎంతో ఇష్టం. అయినా నేను ముందుకు వెళ్ళటం లేదా?" అనే సరికి నిజమేననిపించి ఇంకా దారిలో కనిపించిన తోడేలును, దుప్పి, జింక, ఎనుబోతు ఇలా చాలావరకు చేరి గుంపుగా సింహం గుహకు చేరాయి.

నిద్రపోతున్న సింహాన్ని లేపడం ఎందుకని అన్నీ గుహ బయటే కావలి కాసాయి.ఇక లేచిందని తెలియగానే ఒకదాని వెనుక ఒకటి కనిపించకుండా ఉండేందుకు వీలుగా దాక్కుంటున్న తీరును గమనించి కుందేలు నవ్వుకుంది. మృగరాజు తినాలనుకుంటే ఈ దాక్కోవడాలు తనకు తెలియవా? అనుకుని ముందుగా గజరాజును పంపింది. గుహలో పట్టని ఏనుగు ఒక్కసారిగా ఘీంకారం చేసింది. అది విన్న సింహం బయటకు వచ్చి తనకు పది రెట్లు ఎత్తున్న ఏనుగు ఎదుట కూర్చుని విషయాల్ని కదిపింది. అడవిని అందంగా తాను తీర్చి దిద్దుదామని అనుకుంటోందని, అందుకోసం అన్నీ తమ తమ సహాయాన్ని ఇవ్వాల్సి వస్తుందని తెలిపింది. సైన్యంలా ఏర్పడటానికి అందరినీ పురికొల్పింది. ఎవరికి చేతనయినంత బలం, తెలివి వారికి ఉన్నాయి. వాటిని ఉపయోగిస్తే అడవిలో ఏ కొమ్మ ఎవరూ నరకలేరని, అడవులు అగ్నికి ఆహుతి కావని, ఎలాంటి ఆపద తమకు రాదని తీర్మానించింది. అందుకు ఒక కమిటీ వేస్తానని ఆ ప్రకారం అందరూ నడుచుకోవాలని తెలిపింది.

అన్నీ విన్న ఏనుగు 'సింహరాజా! ఇంతకీ నీకీ సలహా ఇచ్చినవారెవరు? నన్ను ఈ పదవిలో ఉంచినదెవరు అని అడిగింది.

'ఓ! అదా ఇంకెవరు చీమ. ఇందాకే నా దగ్గరకు వచ్చి కుట్టింది. మృగరాజా? నన్నెందుకు చంపేయవు? అని అడిగింది. నేను అన్నాను. నాకు ఆహారంగా పనికిరాని నిన్ను చంపి నేనేమి చేయాలి? అనగానే అయ్యో! ఏమీ అనుకోకు. వానాకాలం వస్తోందని నేను మావారంతా పుట్టను కట్టుకుంటున్నాము. నువ్వేమో అక్కడకొచ్చి కూర్చున్నావు. అందుకే కుట్టాను. అయినా నువ్వలా ఖాళీగా కూర్చోవడం వల్లే నీకు క్రూరమైన ఆలోచనలు వస్తున్నాయి. నువ్వు కూడా అడవిని కాపాడుకో. అందమైన వృక్ష సంపదను మానవజాతి నాశనం చేసి జంతు జాతికే ఆసరా లేకుండా చేస్తున్నారు. మీలో ఏ ఒక్కరు జనారణ్యంలోకి వెళ్ళినా మానవజాతి తరిమి తరిమి కొడుతున్నారు. మీరేమో మీ రాజ్యంలోకి వస్తున్నవారిని వదిలేసి వారు నాశనం చేస్తుంటే చూస్తున్నారు అంది. అపుడే నాకు ఆ ఆలోచన వచ్చింది. ఏనుగు ఒక్కటి చాలు ఎవర్నైనా మట్టుపెట్టడానికి. తనని ఆసరాగా తీసుకో నీకు తిరుగుండదు అనికూడా అంది. నా సోదరులు పులి జాతి కూడా నీలాగే చురుకుగా ఉంటాయి. అందుకే.. నా ఈ నిర్ణయం.

ఇక్కడ ప్రతి ఒక్కరికీ తమకు తగినంత శక్తి ఉంది. తమను తాము కాపాడుకునే తెలివి తేటలున్నాయి. వాటిని వినియోగించు కోండి. నేను తక్కువ ఎక్కువ అనే ఆలోచన వద్దు. కలిసికట్టుగా పనిచేస్తే మనం సాధించలేనిది ఏమీ ఉండదని నా అభిప్రాయం అంది ఆవేశంగా మృగరాజు.

అదేదో అడవిని సాధించాలని నేను ఈ నిర్ణయం తీసుకోలేదు. మన అడవిని మనం సాధించుకోవాలని నా ఆలోచన అంతే! అందరికీ నమస్కారం. ఎందుకంటే నేను ఎవరిని చూస్తే ఏ గుణం బయటకు వస్తుందో తెలియదు. అందుకే మీరంతా నాకు దూరంగా ఉంటూ ఈ అడవిని కావలి కాయండి" అని గుహలోకి వెళ్ళిపోయింది.

చీమకున్నంత ఆలోచన తనకు లేదని గ్రహించి ఏనుగు చిన్నబోయింది. అడవిని కాపాడితే చీమకేమి వస్తుంది? ఒకరి సుఖాన్ని కోరలేని జీవితం ఉంటే ఏమి? లేకుంటేనేమి? ఇంత శరీరముంటే సరిపోతుందా? చీమకున్నంత మెదడు లేకపోయింది కదా? అని వాపోయింది. మనసులోనే చీమకు కృతజ్ఞతలు చెప్పుకుంది ఏనుగు.



-శైలజామిత్ర
9290900879

## ఘంటారావం

పొరపాట్లు
అనుభవ పాఠాలు
అనుభవ పాఠాలు
ప్రగతి బాటలు.

రోతగా మారుతున్న
నేతల భాష
ఆవును అనుసరించే
దూడల దిశ.

కడుపు నిండితే
భక్తి బాట
కడుపుఎండితే
భుక్తి వేట



-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

# దేశభాషల్లోకి తెలంగాణ సాహిత్యం-ముంబైలో తెలంగాణ సాహిత్య పండుగ

దేశ విదేశాల్లో ఉన్న తెలంగాణ ప్రజలకు మన సాహిత్య, సాంస్కృతిక వెలుగులను పంచాలన్న సీఎం కేసీఆర్ దార్శనిక ఆలోచనలకు అనుగుణంగా ముంబైలో 'తెలంగాణ లిటరరీ ఫెస్ట్'ను నిర్వహించను న్నట్టు సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. మహారాష్ట్ర తెలుగు రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముంబైలోని కోహినూర్ మంగళ కార్యాలయం లో డాక్టర్ తాటి నరహరి రచించిన '34 గోఖలే రోడ్ నార్త్', సంగెవేని రవీంద్ర రాసిన 'నిర్బంధ కాలం' కవితా సంపుటి ఆవిష్కరణ సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు.




ముంబైలో ఆదివారం మహారాష్ట్ర తెలుగు రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ తాటి నరహరి రచించిన '34 గోఖలే రోడ్ నార్త్', సంగెవేని రవీంద్ర రాసిన 'నిర్బంధ కాలం' కవితా సంపుటాలను ఆవిష్కరిస్తున్న సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్.

తెలంగాణీయులు అత్యధికంగా ఉన్న ముంబై, తమిళనాడు, కర్నాటక, ఢిల్లీలో తెలంగాణ లిటరరీ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి వచ్చిన ఉజ్వల సాహిత్యాన్ని అన్ని భారతీయ భాషల్లోకి అనువదించాల్సి ఉన్నదని చెప్పారు. ముంబైలో స్థిరపడ్డ తెలంగాణ కవులు, రచయితలు, కథకులు తెలంగాణ సాహిత్యాన్ని మరాఠీలోకి అనువదించే పనిని భుజం మీద వేసుకోవాలని కోరారు. తెలంగాణ నుంచి గొప్ప సాహిత్య సృష్టి జరుగుతున్నదని, అదిఇతర భాషల్లోకి అనువదించబడిన మన సాహిత్యానికి విశ్వ సాహిత్య గుర్తింపు వస్తుందన్నారు.



# 'వంశీ' మరో ప్రతిష్టాత్మక ప్రయోగం చిన్న కథల సంకలనం

అర్థ శతాబ్ది క్రితం సినీనటుడు శోభన్‌బాబు చేతులమీదుగా అంకురార్పణ జరుపుకున్న సంస్థ 'వంశీ ఆర్ట్స్ థియేటర్' సంస్థ పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్న వంశీరామరాజు ఈ సంస్థాధినేత. సాహిత్యం, సంగీతం, నృత్యం, క్రీడ, సేవ, మరియు సామాజిక రంగాల్లో నిర్విరామ కృషి చేస్తు, ఆయా రంగాల్లోని లబ్ధప్రతిష్ఠులను గౌరవిస్తు, క్రొత్త వారిని ప్రోత్సహిస్తు అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలను విస్తరిస్తు ఎనలేని సేవలందిస్తున్న సంస్థ 'వంశీ' కేవలం సత్కారాలు, పురస్కారాలకు పరిమితం కాకుండా దివ్యాంగులు, వృద్ధుల కొరకు ఆవాసాన్ని ఏర్పరిచి సమర్థవంతంగా సామాజిక సేవను అందించడమేగాక, మహా గాయకుడు ఘంటసాల వేంకటేశ్వరరావు మాష్టారుగారికి గుడిని కట్టించి పరమ పవిత్రంగా నిర్వహిస్తున్న ఈ సంస్థ 'వంశీ' ప్రచురణలు స్థాపించి యిప్పటివరకు డజను గ్రంథాలు వెలువరించారు. వీటిలో కథల సంపుటాలు, నవలిక, తెలుగు సామెత నాటికలు, కవితా సంకలనాలు, దిలీప్‌కుమార్ సినిమాల సమగ్ర పరిచయం వంటి వైవిధ్య గ్రంథాలున్నాయి.

యిప్పుడు తాజాగా సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా ఏభై చిన్నకథలతో "వంశీ స్వర్ణోత్సవ కథా సంకలనం' పేరిట ఓ పొత్తాన్ని వెలువరించారు. ప్రముఖ సాహిత్య పత్రిక 'సాహితీ కిరణం' సంయుక్తాధ్వర్యంలో జాతీయ స్థాయిలో కథల పోటీ నిర్వహించి ఎంపికైన 50 కథలతో ప్రకటించిన కథా సంకలనం యిది. పోటీకి వచ్చిన 154 కథల్ని వడగట్టి ఏభయి కథలను ఎంపికజేసారు. ప్రఖ్యాత కథకులు, నవలా రచయిత విహారి న్యాయనిర్ణేతగా వ్యవహరించడం వల్ల ఎంపికలో ప్రామాణికత, ప్రతిష్ఠ యినుమడించిందని చెప్పవచ్చు. పోటీకి వచ్చిన కథలలో 50 కథలను ఎంపిక చేయడమే కాదు.. మూడు ఉత్తమోత్తమ కథలను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికజేయడం ఓ చిన్నపాటి యజ్ఞమే అనిచెప్పవచ్చు.

తెలుగులో మొట్టమొదటి మహిళా కథ రచయిత్రి భండారు అచ్చమాంబగారి అలనాటి చిత్రాన్ని గ్రంథ ముఖచిత్రంగా ముద్రించడం సముచితంగా గోచరిస్తుంది. దటీజ్ 'వంశీ'.

చిన్నకథ రాయడం చాలా కష్టం. క్లుప్తతకు ప్రాధాన్యం యివ్వాలి. గాఢత లోపించకూడదు. ఒక చిన్న సంఘటనని రచయిత తనదైన రచనా శిల్పంతో కథలా మలచగలగాలి.పాఠకుల ఊహకందని మలుపులుండాలి. ఏకబిగిని చదివి పాఠకుడితో 'ఆహా' అనిపించగలగాలి. సమాజానికి ప్రబోధాత్మక సందేశం అందాలి. కథకుడి రచనా శక్తికి ఓ విధంగా పరీక్షే, పోటీ కథలంటే మరీనూ.

కర్నాటక రాష్ట్రం నుండి, ధార్వాడ్ నివాసి పి. గోపీకృష్ణ రచించిన 'రిక్వెస్ట్ స్టాప్' ప్రథమ బహుమతికి ఎంపికై 5000వేల రూపాయల




పారితోషికం అందుకున్నది.

మూడు సంవత్సరాల వయస్సు గల ఓ బాలుడు 'ఆటిజం' జబ్బుతో బాధపడ్తు ప్రాణాపాయస్థితిలో వుంటాడు. ఆ పసిబాలుడ్ని కాపాడటానికి అన్ని రకాల నిబంధనలను, ఆంక్షలను పక్కకుపెట్టి రాజస్థాన్‌లోని ఫాల్నా రైల్వే స్టేషన్ నుండి ముంబయికి గూడ్సు రైలు డ్రైవర్ ద్వారా ఔషధాన్ని చేరవేయడం కథాంశం. కరోనా విలయ తాండవం చేస్తున్న రోజుల్లో రవాణా వ్యవస్థ నిర్వీర్యమై, అత్యవసర పరిస్థితుల్లో కూడా రాకపోకలు స్థంబించిపోయిన తీరును కళ్ళకు కట్టిన కథ. మానవత్వ పరిమళాలు గుబాళించిన కథ. మనిషి ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో నిబంధనలు, ఆంక్షలు పక్కకు పెట్టాలనే సందేశాన్ని అందించిన కథ యిది.

3000 రూపాయల పారితోషికం అందుకున్న ద్వితీయ ఉత్తమ కథ "కుక్కను కొడితే" రచయిత్రి కోట్ల వనజాత. ఈమెది మహబూబ్‌నగర్. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యంగా రెవెన్యూ శాఖలో ఆఫీసర్ల పేరు చెప్పి కక్షిదారుల నుండి మధ్యవర్తులు లంచాలు ఎలా పిండుతారో తెలియ చెప్పిన కథ.

ఆఫీసర్ లంచగొండి అవుతే పాపిష్ఠి డబ్బులే.. డబ్బులు.. ఈ బలహీనతను అడ్డుపెట్టుకుని బ్రోకర్లు చెలరేగిపోతారు. కుక్కను కొడితే డబ్బులు రాలుతాయో లేదో కాని అవసరార్థం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే అమాయక ప్రజలను పిండితే లంచాల రూపంలో డబ్బు వర్షంలా రాలుతుంది. వాస్తవికతకు అద్దం పట్టిన కథ.

తృతీయ బహుమతి పొందిన కథ 'ఆత్మాభిమానం'. రెండు వేల రూపాయల పురస్కారాన్ని అందుకున్న ఈ కథ రచయిత్రి వైజాగ్ వాస్తవ్యులు పద్మావతి రాంభక్త. శ్రామిక జీవులు కోరుకునేది వారి కష్టానికి సరిపడా కూలిడబ్బులు.. కాస్తంత ప్రేమ, ఆదరణ. డబ్బులేకపోవచ్చు. కానీ ఆత్మాభిమానం వారి సొత్తు. ఎట్టి పరిస్థితుల్లో స్వాభిమానాన్ని కుదువపెట్టలేని శ్రామికులు అవసరమైతే తమ నిరసనను ఎంత సున్నితంగా తెలియజేస్తారో ఈ కథ చెప్తుంది 'Brave' అనిపిస్తుంది.

ఈ కథల పోటీలో కొత్త వారితో బాటు లబ్ధ ప్రతిష్ఠులు కూడా పాల్గొనడం విశేషం. సలీం. సింహప్రసాద్, దేశరాజు, కూరచిదంబరం, పోలాప్రగడ జనార్థనరావు (జెన్నీ) చలపాక ప్రకాష్, వి. రాజారామమోహన రావు, వడలి రాధాకృష్ణ, చంద్రశేఖర ఆజాద్, వై. రామకృష్ణ వంటి ప్రభృతుల కథలు సంకలనంలో చోటు చేసుకోవడం విశేషం. నేను అన్ని కథలూ చదివాను. సామాజికాంశాల చుట్టూ పరిభ్రమించిన కథలు యివి. మన జీవితాల్లో తటస్థపడిన సంఘటనలు అనేకం పలకరిస్తాయి. కొన్ని స్వానుభవాలు.. మరికొన్ని పరాయి అనుభవాలు.. యిలా ఒడిసిబట్టి రచయిత(త్రు)లు కథలుగా మలిచి అందించారు. చదివి ఆస్వాదించాల్సిందే.

చివరగా పెద్దూరి వెంకటదాసు రాసిన కథ 'రచ్చబండ' తమాషా కథాంశాన్ని, గమనిద్దాం.

వెంకట్రామయ్య ఆ ఊరి పెద్ద. ఊళ్ళో సమస్యలన్నింటిని రచ్చబండ వద్ద ఆయనే పరిష్కరిస్తాడు. ఆయన తీర్పు ఊళ్ళో అందరికీ శిరోధార్యం. కానీ ప్రస్తుత సమస్య వింతైనది. నిందితురాలు వెంకట్రామయ్య భార్య. బాధితురాలు పక్కింటి యిల్లాలు. వెంకట్రామయ్య ఇంటిలోంచి పందికొక్కులు పక్కింట్లోకి కన్నాలు జేసుకుని ప్రవేశించడమే గాక ఆ ఇంటి ధాన్యాన్ని బొక్కేస్తున్నాయి. ఇంటిని సర్వనాశనం చేస్తున్నాయి చివరకు ఓ పందికొక్కును చంపేసింది పక్కింటి యిల్లాలు. ఆమెకు జరిగిన నష్టానికి వెంకట్రామయ్య భార్యే కారణం. యిదీ అభియోగం. తీర్పు చెప్పాల్సింది వెంకట్రామయ్య. పక్కింటి ఇల్లాలికి జరిగిన నష్టానికి తన భార్యను బాధ్యురాలిని చేస్తు పక్కింటామెకు నష్ట పరిహారం చెల్లించాల్సిందేనని వెంకట్రామయ్య తీర్పు చెప్పాడు. యిక్కడే ఓ మెలిక పెట్టాడు. తన భార్య అపురూపంగా పెంచుకుంటున్న పందికొక్కును సంహరించినందుకు గాను పక్కింటావిడ కూడా తన భార్యకు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని తన తీర్పులో పేర్కొన్నాడు. రెంటికీ సరిపోయింది. సమయస్ఫూర్తితో వెంకట్రామయ్య సమస్యను పరిష్కరించిన తీరు ఊరి ప్రజల ప్రశంసలందుకుంది. చిన్న పిల్లలకు బోధించే నీతి కథలా వుంది కదూ! యిలా పెద్దలతో బాటు చిన్న పిల్లలకు కూడా ఉపయుక్తమైన కథలు చాలానే వున్నాయి.

'వంశీ' ఏ కార్యక్రమం చేబట్టినా అంగరంగ వైభవంగా, ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఏభయి చిన్నకథలతో సంకలనం వెలువరించడం ఓ ప్రయోగం. కథా ప్రియులకు నిజమైన కానుక. ఈ మధ్యనే గ్రంథావిష్కరణ సభ వైభవోపేతంగా జరిగింది. ఈ కథా సంకలనంపై వచ్చే ఆదాయాన్ని 'వంశీ' సంస్థ నిర్వహిస్తున్న 'సీనియర్ సిటిజన్స్' హోమ్‌కు అందజేస్తామని రామరాజు ప్రకటించడం అభినందనీయం. అన్ని గ్రంథాలయాల్లో వుంచదగ్గ కథా సంకలనం యిది.

ప్రతులకు:జ్యోతి వల్లభోజు
సెల్: 8096310140



- రమణ వెలమకన్ని
సెల్: 9866015040



# ఎక్కడి గాలి ఇది

ఎక్కడి మేఘమో
ఒకటి తారట్లాడుతూ చుట్టపు చూపుగా వచ్చి
చుట్టూ చుట్టూ తిరుగుతూ నాలుగు నీటి చుక్కలుగా కరిగి
పలకరింత జల్లుగా కిటికీ పక్కన కూనిరాగమై
గుండె తడిమి పరిమళాలు రాలుస్తూ .....

చినుకు చినుకునా ఒదిగి పొదిగిన తలపుల రవ్వలు
సంకీర్ణమైన సమయాలను వెయ్యి ముఖాలతో వికర్ణీకరిస్తూ ...
చూపులు హరివిల్లులై............
పెదవులపై పాకే ఊహై విరగబూసిన కాశీ రత్నం తీగలా ...
నీళ్ళల్లో కాళ్ళాడిస్తూ
ప్రవాహాన్ని బేరీజు వేసుకుంటున్న స్వప్నాలు
గాలివాటుకే జలజల మంటూ రాలిపడే
పున్నాగల మెత్తని సవ్వడి
అక్షరాలనూ పెదవి దాటని అలవోక రాయబారాలనూ
పెనవేసుకొన్న రాధామనోహరాల సుతి మెత్తని సుగంధం
మళ్ళీ ఓ పులకరి0తగా ...........
-ఎప్పుడూ అంతే
రెండడుగులు ము0దుకు '
మూడడుగులు వెనక్కు "
గుడు గుడు గు0చా లాడుతూ ఉనికి.



-స్వాతీ శ్రీపాద
8297248988

# ప్రముఖకవి డా॥వడ్డేపల్లి కృష్ణకు ఎన్టీఆర్ పురస్కారం




వడ్డేపల్లిని సత్కరిస్తున్న అతిథులు.

నవరస విశ్వవిఖ్యాత నటుడు, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ డా॥ నందమూరితారక రామారావు శతజయంతిని పురస్కరించుకొని అఖిల భారత తెలుగుఅకాడమీ బెంగుళూరు ఆధ్వర్యంలో సిద్దార్థ కళాశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగాయి.సంస్థ అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ, స్థానిక సమన్వకర్త డా॥.జి. పూర్ణచంద్‌ల సంయుక్త నిర్వహణలో జరిగిన స్థానిక సభాకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంటు సభ్యుడు వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితర అతిథులతో కలిసి ప్రముఖ కవి, సాహిత్యమూర్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి డా॥వడ్డేపల్లి కృష్ణతోపాటు వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తూ ఖ్యాతిగాంచిన పలువురు కళాకారులు, సాహితీవేత్తలను ఘనంగా సత్కరించి ప్రత్యేక ఎన్టీఆర్ శతజయంతి జ్ఞాపిక, ఎన్‌టిఆర్ పురస్కారాలను ప్రదానంచేసి వారిసేవలను అభినందించారు. ముఖ్యంగా నందమూరి తారక రామారావు రాష్ట్ర ముఖ్యమంత్రి 1987లో వడ్డేపల్లి కృష్ణను రాష్ట్రకవి పురస్కారంతో సన్మానించిన విషయాన్ని గుర్తుచేశారు.

# ఉచిత కల్యాణ వేదిక పోస్టర్ ఆవిష్కరణ



ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వివాహాల కోసం ప్రధాన మందిరంలో అలంకరించిన వేదిక ఉచితంగా అందించే కార్యక్రమ ప్రారంభోత్సవం ఇటీవల త్యాగరాయ గానసభలో జరిగింది. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ప్రముఖ సినీ నటుడు కృష్ణ మంగళవారం తన నివాసంలో విడుదల చేశారు. దీనికి సంబంధించిన వివరాలు తెలుసుకొని గానసభ అధ్యక్షుడు కళా జనార్థన మూర్తిని కృష్ణ అభినందించారు. కార్యక్రమంలో సినీరచయిత బుర్రా సాయిమాధవ్, శివకృష్ణ, నటులు నరేష్, మాణిక్, శ్రీనివాస్, టి. చిట్టిబాబు పాల్గొన్నారు.






నిశి
వెలుగుకు
సంకేతం-
కష్టాలు
మెరుగుకు
కేతనం!



చన్నీళ్ళతో
ముఖాన్ని కడిగి
కన్నీళ్ళను దాచేయవచ్చు-
బాధలకు
చిరునవ్వుల ముసుగుతొడిగి
బ్రతికేయవచ్చు!



-డా॥విప్లవ్‌దత్ శుక్లా
సెల్:9849185878




మే29న హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావేదికలో సాహితీకిరణం నిర్వహించిన కార్యక్రమంలో పింగళి వేంకట కృష్ణారావు రచించిన 'కృష్ణాలహరి' గ్రంథాన్ని డా॥పాలకుర్తి మధుసూదనరావు ఆవిష్కరించారు. చిత్రంలో సి. హెచ్. ఎన్. ఎస్. శర్మ, పొత్తూరి సుబ్బారావు, డా॥రేవూరి అనంత పద్మనాభరావు, డా॥వై. రామకృష్ణారావు, గుడిబండి వెంకటరెడ్డి, పెద్దూరి వెంకటదాసు.




నమ్మలేని నిజాలు

అంటు తవులు
మంకీపాక్స్ చర్మరోగం
మందులున్నాయి.

కిక్ క్విట్ హోరు
రెండు పార్టీల తీరు
జనం బేజారు.

కోనలో చిచ్చు
అమలా మలమల
తిమిర నేత్రం.

ఉపన్యాసాలు
పల్లీలు బఠాణీలు
బుర్ర గోకుడు

పెట్టు 'బడులు'
లాభాలు కొల్లగొట్టు
విద్యా వ్యాపారం.

- రేడియమ్
సెల్: 9291527757



# నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

శ్రీనిజాలు

రాష్ట్రంలో కొదువలేదు
కరెంటెలుగు సాగునీరు !
ఊరు నోరు చల్లబడే
పుష్కలంగ తాగునీరు !

ఆత్మగౌరవానికిపుడు
ఎనిమిదేండ్ల పునాది!
పోయిందా మిగిలిందా
ఎన్నేండ్లది మనాది ?

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245



హైదరాబాద్ | గురువారం 2-6-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 242 | పేజీలు:8 | వెల: రూ.1/-


# వాణిజ్య పంటలను పండించాలి : మంత్రి నిరంజన్ రెడ్డి



నల్లగొండ, జూన్ 1: మూస ధోరణిలో ఒకే రకమైన పంటలు పండించకుండా, వాణిజ్య పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. అన్నదాతలను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నల్లగొండ, యాదాద్రి జిల్లాల వ్యవసాయ అధికారులకు, రైతుబంధు సమితి సభ్యులకు వానాకాలం సాగు సన్నద్ధతపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ఇవాళ రాష్ట్రంలో ఉన్న బీడు భూములన్ని పలు రకాల పంటలతో కళకళలాడుతున్నాయని తెలిపారు. 2020-21 సంవత్సరంలో 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ పండించిందని గుర్తు చేశారు. దేశానికే అన్నం పెట్టేస్థాయికి తెలంగాణ చేరుకోవడం మనందరికీ గర్వకారణం అని మంత్రి పేర్కొన్నారు.

ప్రజల జీవన విధానంలో మార్పులు వచ్చాయి. ప్రజల ఆహారపు అలవాట్లు కూడా మారాయి. వాటికి అనుగుణంగా తృణ ధాన్యాలు, ఉద్యానవన పంటలను కూడా పండించాలని మంత్రి సూచించారు. ఇవాళ నూనె గింజల కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 2 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తామన్నారు. భవిష్యత్‌లో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరిస్తామని స్పష్టం చేశారు.

తెలంగాణ పత్తి అంటే హాట్ కేక్ లాగా అమ్ముడు పోతుందని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆముదం పంటకు కూడా అద్భుతమైన లాభాలు వస్తాయి. పంట మార్పిడి వల్లనే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. వ్యవసాయ అధికారులు పర్యటనలు చేసి, కొత్త కొత్త వ్యవసాయ విధానాలు తెలుసుకోవాలని మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు.

# అభివృద్ధిపైనే మా దృష్టి.. రాజకీయాలపై కాదు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జూన్ 1: టీఆర్ఎస్ ప్రభుత్వ దృష్టి అంతా అభివృద్ధిపైనే.. రాజకీయాలపై కాదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు.. మిగతా సమయమంతా అభివృద్ధికే కేటాయిస్తామని ఆయన తేల్చిచెప్పారు. గచ్చిబౌలిలో జడ్ఎఫ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు.



తెలంగాణ ప్రాంతం పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతం అని పేర్కొన్నారు. ఐటీ కంపెనీలకు అన్ని రకాల వాతావరణం ఇక్కడ అందుబాటులో ఉందన్నారు. హిజాబ్, హలాల్, మతకల్లోలాలు ఇక్కడ లేవన్నారు.

ప్రతిభ ఉన్న యువతకు ఎన్నో అవకాశాలు ఇక్కడ ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం భారీ కంపెనీలనే కాకుండా చిన్న, మధ్యతరహా కంపెనీలను కూడా ఆకర్షిస్తుందన్నారు. ఆటోమొబైల్ రంగంలో బాశ్, హ్యుందాయ్ తదితర ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాయన్నారు.

తెలంగాణ మొబిలిటి వ్యాలీ(టీఎంవీ)లో భాగంగా జడ్ఎఫ్‌ను ఇక్కడికి ఆహ్వానించామన్నారు. భారతదేశ రోడ్లకు అనుగుణంగా వాహనాలను రూపొందించాల్సి ఉంటుందని, అటానమస్ డ్రైవింగ్ విధానంలో ఇక్కడ ప్రత్యేక ప్రోగ్రామింగ్‌ను రాయాల్సి ఉంటుందని, ఇది ఒక సవాల్ అంటూ సరదాగా నవ్వుతూ వ్యాఖ్యానించారు. మొబిలిటి, ఎమర్జింగ్ టెక్నాలజీలు రాబోయే కాలంలో ఉద్యోగాలు కల్పించడంలో, ఆర్థికంగా ఎదుగుదులలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, జడ్ఎఫ్ టెక్నాలజీ ప్రెసిడెంట్, ఇండియా రిజినల్ హెడ్ కేవీ సురేశ్, సీనియర్ ఉపాధ్యక్షుడు డ్రిక్ అడమ్‌జిక్, ఉపాధ్యక్షుడు కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట, జూన్ 1: కల్లుగీత కార్మికులందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంది. ఎంతో ముందు చూపు ఉన్న వ్యక్తి సీఎం కావడం తెలంగాణ ప్రజల అదృష్టమని, కల్లుగీత కార్మికులకు లైసెన్సులు, కులవృత్తులను కాపాడేందుకు నిత్యం కృషిచేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు.

సిద్దిపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో 529 మంది గీత కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటలో రూ.5 కోట్లతో ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ ఏసీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామని, రెండు నెలల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక గౌడ కులస్తులకు వైన్ షాపుల్లో రిజర్వేషన్లు, సొసైటీ పునరుద్ధరణ, కొత్త లైసెన్సులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గీ కార్మికులకు లైసెన్సులు దొరికేవి కావు. పైగా సొసైటీలు రద్దు చేసేవారని మంత్రి గుర్తు చేశారు. గీత కార్మికుల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ఎనిమిదేండ్లలో గీత కార్మికులపై ఒక్కకేసు, వేధింపులు లేకుండా సేవలు అందించామని మంత్రి వివరించారు.

గీత కార్మికుడు మృతి చెందితే ఎక్స్ గ్రేషియాతో పాటు, 15 శాతం వైన్ షాపులలో రిజర్వేషన్లు తెచ్చిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ అన్నారు. బడ్జెట్లో గౌడ కులస్తులకు వంద కోట్లు కేటాయించామన్నారు. కేంద్రం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కక్ష గట్టింది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని మండిపడ్డారు.

మత్స్య కార్మికులకు ఉన్న తరహాలో గీత కార్మికులకు ప్రత్యేక కార్యక్రమాన్ని త్వరలోనే సీఎం కేసీఆర్ తేనున్నారని మంత్రి వెల్లడించారు. అనంతరం సివిల్స్ లో 566వ ర్యాంకు సాధించిన కొండపాకకు చెందిన అఖిల్ యాదవ్‌ను అభినందించారు.

# ఎనిమిదేళ్లలో ఐటీలో అద్భుతమైన పురోగతి : కేటీఆర్

హైదరాబాద్, జూన్ 1: గడిచిన ఎనిమిదేళ్లలో తెలంగాణలో ఐటీలో అద్భుతమైన పురోగతి సాధించామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. 2021-22 ఏడాదికి ఐటీ వార్షిక నివేదిక బుధవారం విడుదల చేశారు. హైటెక్ సిటీలోని టెక్ మహీంద్రా కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం నుంచి సాధించిన పురోగతిని వివరించారు. కరోనా మహమ్మారి ప్రభావం ఉన్నా గతేడాది అంచనాలకు మంచి రాణించామన్నారు.

ఐటీ, అనుబంధ ఎగుమతుల్లో గతేడాది 26.14శాతం వృద్ధి సాధించినట్లు తెలిపారు. జాతీయ సగటు 17.2 శాతం కంటే 9 శాతం ఎక్కువ వృద్ధి సాధించామన్నారు. 2021-22లో ఐటీ ఎగుమతుల విలువ రూ.1,83,569 కోట్లనీ, దేశంలో 4.5లక్షల ఉద్యోగాలు వస్తే హైదరాబాద్‌లో లక్షన్నర వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో ఐటీ ఉద్యోగుల సంఖ్య 7,78,121గా ఉన్నాయని, తెలంగాణలో ఎనిమిదేళ్లలో 4.1లక్షల ఐటీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఈ నెల 20న టీ హబ్ రెండో దశ ప్రారంభిస్తామని, టీ వర్క్స్ కొత్త ఫెసిలిటీ ఆగస్టు ప్రారంభించే యోచనలో ఉన్నట్లు కేటీఆర్ ప్రకటించారు.

# అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటిన నిఖత్ జరీన్, ఇషాసింగ్‌కు రూ.2 కోట్లు నజరానా: సీఎం కేసీఆర్

హైదరాబాద్, జూన్ 1:ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో 'గోల్డ్ పంచ్' విసిరిన తెలంగాణ బిడ్డ నిఖత్ జరీన్‌కు సీఎం కేసీఆర్ (అఓ ఐఅఖీ) భారీ నజరానా ప్రకటించారు. ఆమెతోపాటు ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ పోటీల్లో స్వర్ణం సాధించిన మరో తెలంగాణ తేజం ఇషా సింగ్‌కు కూడా భారీ నజరానా ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించిన నిఖత్ జరీన్, షూటింగ్ ఛాంపియన్‌గా నిలిచిన ఇషా సింగ్ ఇద్దరికీ చోరో రూ.2 కోట్లు నగదు బహుమతి ఇస్తున్నట్లు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది.నగదుతోపాటు ఇద్దరికీ ఇంటి స్థలాలు కూడా కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జూబ్లీహిల్స్ లేదా, బంజారాహిల్స్‌లో ఈ స్థలం కేటాయించనున్నట్లు సమాచారం. ఈ క్రీడాకారులు హైదరాబాద్ చేరుకున్న సమయంలో మంత్రులు, క్రీడాకారులు, అభిమానులు అంతా కలిసి వాళ్లకు ఘనస్వాగతం పలికిన సంగతి తెలిసిందే.

# సినీ పరిశ్రమలో విషాదం.. ప్రముఖ సింగర్ కేకే హఠాన్మరణం



కోల్‌కతా, జూన్ 1: సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ సింగర్ కేకే పేరొందిన కృష్ణకుమార్ కున్నత్ (53) హఠాన్మరణం చెందారు. కోల్‌కతాలో బుధవారం రాత్రి సంగీత ప్రదర్శన ఇచ్చారు. ఆ తర్వాత హోటల్‌కు చేరుకున్న తర్వాత గదిలోనే కుప్పకూలినట్లు సమాచారం. ఆ తర్వాత ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు సీఎంఆర్ఐ దవాఖాన వైద్యులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ లాంఛనాలతో కేకే కి నివాళులు - ఆయన మృతి బాధాకరం -మమతాబెనర్జీ

కోల్‌కతా, జూన్ 1:రవీంద్ర సదన్‌లో కేకే పార్థీవదేహానికి సైనిక లాంఛనాలతో నివాళులర్పించారు. జవాన్లు గాల్లోకి తూటాలు పేల్చగా..పశ్చిమబెంగాల్ సీఎం మమత బెనర్జీ తోపాటు ..కేకే కుటుంబసభ్యులు ఆయన పార్థీవదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు..అద్భుతమైన టాలెంట్ ఉన్న యువ గాయకుడు కేకే ఆకస్మిక మృతి బాధాకరం. ఆయన గురించి ఏమి చెప్పగలను? ' అని సీఎం మమతా బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. కేకే ఆకస్మిక మరణంపై బాలీవుడ్ కంపోజర్ ఇస్మాయిల్ దర్బార్ మాట్లాడుతూ..ఇవాళ నా పుట్టినరోజు.

ఈ రోజు కేకే లాంటి మంచి స్నేహితుడిని, ప్రతిభావంతులైన గాయకుడిని కోల్పోవడం నన్ను ఎంతో నిరుత్సాహపరుస్తుంది. కేకే చాలా మంచి మనిషి.నిజాయితీ గల వ్యక్తి. కేకేతో నాకు చాలా జ్ఞాపకాలు ఉన్నాయని అన్నారు. తెలుగు, తమిళం, హిందీతోపాటు వివిధ భాషల్లో ఎన్నో సూపర్ హిట్ సాంగ్స్ పాడిన కేకే హఠాన్మరణం పట్ల సినీ, సంగీత ప్రపంచం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది.

## చరిత్రలో నేటినిజం



కం॥ [illegible]

(జూన్ 2 దర్శకుడు 'మణిరత్నం' పుట్టిన రోజు...)

-రాధశ్రీ
సెల్: 9494481210



# తెలంగాణ వచ్చాకే సమస్యలు దూరం అయ్యాయి




హైదరాబాద్, జూన్ 1: ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిష్కరించబడ్డాయని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదఎచెప్పారు. బుధవారం ఉఊఓఅ కార్యాలయంలో ఈ నెల 3 నుండి 15 వ తేదీ వరకు నిర్వహించనున్న పట్టణ ప్రగతి కార్యక్రమం పై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హోంమంత్రి మహమూద్ అలీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణాలు, పల్లెల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. ఈ నెల 3 వ తేదీ నుండి ప్రారంభం కాకున్న పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం 391 ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రతి టీం కు రెండు వాహనాలను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ టీం లు ప్రజలతో కలిసి ఆయా కాలనీ లు, బస్తీలలో పర్యటించి పారిశుధ్య నివారణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, హాస్పిటల్స్, స్కూల్స్, బస్తీ దవాఖానా లు, అంగన్ వాడి కేంద్రాలు, బస్తీలు, కాలనీలలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కొన్ని చోట్ల ప్రజలు రహదారులపై చెత్తను వేస్తున్నారని ఆయా ప్రాంతాలలో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా ఎంతో కాలంగా ఉన్న వరదముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ూఔఆఖ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో నాలాల్లో పూడిక తొలగించడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, ఆక్రమణలను తొలగించడం వంటివి చేపడుతున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో మేయర్ విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఓఒం లు దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, రాజాసింగ్, జాఫర్ హుస్సేన్, కౌసర్ మొహినోద్దీన్, మౌజం ఖాన్, ూఇచిఎఆఅ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, బెవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ నగేష్, ఉఊఓఅ కమిషనర్ లోకేష్ కుమార్, అదనపు కమిషనర్ సంతోష్, జోనల్ కమిషనర్ లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

# బిసి గురుకులాల్లో ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు జూన్ 2 ఆఖరు తేదీ

హైదరాబాద్, జూన్ 1:తెలంగాణ బీసీ సంక్షేమ గురుకులో6, 7, 8వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు జూన్ 2 వ తేదీతో ముగుస్తుందని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి మల్లయ్యబటు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి 19 జూన్ న ప్రవేశపరీక్ష నిర్వహిస్తామన్నారు.

డిగ్రీ, ఇంటర్ కోర్సుల ప్రవేశపరీక్ష హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.డిగ్రీ, ఇంటర్ కోర్సుల్లో చేరాలనుకునే బీసీ విద్యార్థులకు ఈనెల 5న నిర్వహించే ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు http://mjptbcwreis.telangana.gov.in వెబ్ సైట్లో అందుబాటులో ఉన్నాయని మల్లయ్య బట్టు పేర్కొన్నారు. వారి వారి జిల్లా కేంద్రాల్లో జూన్ 5వ తేదీన పరీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రవేశ పరీక్షలకు సంబంధించి, హాల్ టికెట్ కు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే 040-23322377, 23328266 ఫోన్ నెంబరులో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# ఆ ఇద్దరి నామినేషన్లు తిరస్కరణ.. రాజ్యసభ ఎన్నిక ఏకగ్రీవమే..!

హైదరాబాద్, జూన్ 1: తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలకు శ్రమజీవి పార్టీ తరపున దాఖలు చేసిన నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఈ పార్టీ తరపున భోజరాజ్ కోయల్కర్, జాజుల భాస్కర్ నామినేషన్లను సమర్పించిన సంగతి తెలిసిందే. రాజ్యసభ నామినేషన్ల పరిశీలన గడువు నేటితో ముగిసింది. అయితే శ్రమజీవి పార్టీ అభ్యర్థుల నామినేషన్లు సరిగా లేకపోవడంతో.. ఆ రెండింటిని తిరస్కరించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

దీంతో టీఆర్ఎస్ అభ్యర్థులు దీవకొండ దామోదర్ రావు, హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్థసారథి రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 3 వరకు గడువు ఉంది. ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం.. రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నారు.

# ఎన్టీఆర్ సాంస్కృతిక వైభవ మహోత్సవం పుస్తకావిష్కరణ



హైదరాబాద్, జూన్ 1: మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతిలో ఎన్టీఆర్ సాంస్కృతిక వైభవ మహోత్సవం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమిళనాడు మాజీ గవర్నర్ పీఎస్ రామ్మోహన్ రావు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నటుడిగా, నాయకుడిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేశా రన్నారు. అలాంటి మహనీయుని శతజయంతి ఉత్సవాలను రసమయి సంస్థ ఆధ్వర్యంలో జరగడం అభినందనీయమన్నారు. సంస్థ అధినేత డాక్టర్ ఎంకె రాము, ఎన్టీఆర్ పై రచించిన పుస్తకం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి సముద్రాల వేణు గోపాలచారి,రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీకాంతం, రిటైర్డ్ ఐఆర్ఎస్ నరసింహ అప్ప , ఏపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ , టీడీపీ మహిళా నేత నన్నపనేని రాజకుమారి , ప్రముఖ చిత్ర నిర్మాత నాగబాల సురేష్ పాల్గొన్నారు .

# పడుగు పేకల మధ్య ఓ ప్రజ్ఞాశీలి ప్రస్థానం..



శీలావి
ఇక లేరు...

రంగెలిసిపోయిన
పురాచరిత్ర గోడల రాజమండ్రి పట్టణంలో
ఆసు కండెల పరుగులకీ
నేత మగ్గాల రాత్రింబవళ్ల కదలికలకీ
నిలయమైన ఓ చిరుగుల
చేనేత పేటలో
ఎత్తరుగుల మట్టిగోడల
పాతకాలపు పెంకుటింట్లో
ముసలి మంత్రసాని మరియమ్మ
అమ్మ కడుపు లోని చీకటి గదిలోంచి
ఈ భూమ్మీదకు లాక్కొచ్చినపుడు
వెల్తురు సూదులు గుచ్చుకున్న బాధతో
కళ్ళు చిట్లించి
కేర్ కేర్ మని ఏడ్చిన మట్టి రంగు బక్క ప్రాణి
మరెవ్వరో కాదు -నేనే

*(శీలా వీర్రాజు గారి వచన కవిత్వ ఆత్మ కథాత్మక కావ్యం--- పడుగు పేకలమధ్య జీవితంలోంచి..)*

పడుగు పేకల మధ్య తన జీవితాన్ని వచన కవిత్వ ఆత్మ కథాత్మక కావ్యం గా అవిష్కరించుకున్న కవి,కథకుడు,నవలాకారుడు,చిత్రకారుడు శీలా వీర్రాజు గారు మనకిక లేరని తెలిసి హతాశుణ్ణి అయ్యాను. గొంతు పెగలలేదు.

రాత్రి 7.3నీకి శివాలయంలో నాకు ఆత్మీయుడైన ఓ పూజారి మిత్రునితో మాట్లాడుతూంటే రాచపాళెం గారు ఫోన్ చేసి శీలా వీర్రాజు గారి మరణ వార్త చెప్పగానే బదులు పలక లేని స్థితి నాది. నిజ్జంగా సాహితీ క్షేత్రం లోంచీ ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రయోగశీలి,శీలా వీర్రాజు గారి అస్తమయంఅత్యంత బాధాకరం. వచన కవితా పితామహుడు స్వర్గీయ కుందుర్తి గారి సమకాలిక మిత్రులూ, అనుయాయి మనకిక లేరన్న నిజం నాకు గొంతు పెగలని వాస్తవం.

ఈ మధ్యనే ముదువారాల కిందట వారే నాకు స్వయంగా ఫోన్ చేసి రాధేయ గారూ కుందుర్తి శత జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని మీకు ఫ్రీవర్స్ ఫ్రంట్ ప్రతిభా పురస్కారాన్ని ప్రకటిస్తున్నాం అని చెప్పి అభినందించారు నన్ను. ఎంత నిగర్వి ,ఎంత నిరాడంబరత్వం,ఏమాత్రం భేషజాలు లేని వారి సాహితీ దాంపత్యం .నిజంగా వర్తమాన తరానికి వారు ఓ రోల్ మోడల్. ఎనిమిది దశాబ్దాల జీవితంలో అరవై ఏళ్ల కు మించిన సాహిత్య ప్రస్థానం వారిది. చిత్ర కారుడి గా తెలుగు నాట వారి ముఖ పత్ర చిత్రాలంకరణ తో వెయ్యి కి పైగా పుస్తకాలు రసజ్ఞులను అలరించిన విషయం మనల్ని అబ్బురపరుస్తుంది. సాహిత్యంలోనూ వ్యక్తిత్వంలోనూ ఆదర్శ దంపతులు వీరు కరోనా కష్ట కాలానికి ముందే నేనూ,ఆమోహం కవయిత్రి శ్రీ సుధ మోదుగు గారు కల్సి వారింటికెళ్ళాం. రెండు గంటలు వారితో సాహిత్య విషయాలు పంచుకున్నాం.ఆనాడు వారితో గడిపిన క్షణాలు నేటికీ నా కళ్ళముందు మెదులుతూనే ఉన్నాయి.ఈ స్థితిలో సుభద్రాదేవి గారికి ధైర్యం చెప్పే సాహసం చేయలేను గానీ వారి దుఃఖాన్ని సాహిత్య లోకమంతా పంచుకోగలదని మాత్రం చెప్పగలను. అశ్రునయనాలతో...

-డా.ఉమ్మడిశెట్టి రాధేయ



నివాళులర్పిస్తున్న సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు.

## అమృతలత అవార్డు & అపురూప అవార్డు గ్రహీతలు

### పద్మవిభూషణ్ డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారు మరియు శ్రీమతి రావు బాలసరస్వతీదేవిగారిచే 'అమృతలత అవార్డు - 2011-13' ప్రదానం



2011 - సాహిత్యం

డా॥ ముదిగంటి సుజాతా రెడ్డి

బహుమతి ప్రదాత : డా॥ హిమచందన్

2012 - నవలారచన

2013 - నవలారచన

2013 - నృత్యం

అపురూప అవార్డు గ్రహీతలు-2013

అమృతలత - అపురూప పురస్కారాలు - 2014 ప్రదానోత్సవం

అపురూప అవార్డు గ్రహీతలు -2014

చేసే కంచరి వాళ్ళ పనితనం.. గడీ ఆవరణలో వీధి నాటకాలను జనంతో పాటు చూసిన సన్నివేశాలను.. బూడిదతో ఎక్కలు (దీపాలు) తుడిచే బొమ్మలను - కారు అద్దాలమీద ముఖాలు చూసుకుని సంబరపడిన సందర్భాలను - చిన్నప్పుడు చెల్లిపొట్ట మీద వాత పెడుతున్న దృశ్యాలను - మగ పిల్లలతో కలిసి తూనీగలను - ఆరుద్ర పురుగు లను పట్టుకున్న ఘటనలను - మోరీల్లో విలాసంగా వదిలిన కాగితపు పడవలను.. మంగలంలో సెనగలు వేయించుకున్న జ్ఞాపకాలను ఏకరువు పెడుతూ.. చక్కని చిత్రాలను జోడించి ఆత్మకథ అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండేలా తీర్చిదిద్దారు.

ఇంకా పల్లెటూరులో పొందిన అనుభూతులను అమృతలతగారు సోదాహరణంగా మనతో పంచుకు న్నారు . చిన్నప్పటి అనేక అనుభవాలను.. ఈ గ్రంథంలో నిక్షిప్తం చేశారు. ఆత్మకథతో ముడిపడి ఉన్న బంధు మిత్రులను - ఉపాధ్యాయులను మరిచి పోకుండా ఫోటోలను ఈ గ్రంథంలో సందర్భోచితంగా పొందుపరిచారు. చుట్టా లను పరిచయం చేస్తూ వారి ఫోటోలను జత పరచడం విశేషం!

ప్రతీ వ్యాసాన్ని రాసే క్రమంలో ఆ రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల్లో కొలువు దీరిన ప్రముఖ నేతల ప్రస్తావన చేసి గ్రంథాన్ని మరింత విజ్ఞాన దాయకంగా మలిచారు.

విద్యార్థి నాయకురాలిగా.. టీనేజీ - కాలేజీ మ్యారేజీ సందర్భాల్లో ఆమె పొందిన.. ఎదుర్కొన్న ఒడిదొడుగులను.. విజయాలను ఈ స్వీయ చరిత్రలో పొందుపరిచారు. మధురమైన జ్ఞాపకాల సమాహా రంగా ముస్తాబు చేయబడిన ఈ గ్రంథంలో.. డా॥ అమృతలతగారి సాహితీ ప్రస్థానాన్ని.. విద్యా సంస్థల నిర్వహణలో విద్యా వేత్తగా.. సామాజిక సేవలో తరించిన కార్యకర్తగా.. ఆమె సాగించిన జీవన రేఖలను చూడగలం.

మంచి రచయిత్రి తెలుగు పాఠకుల హృదయాల్లో కొలువుదీరిన అమృతలత గారు చిన్న పల్లెటూరులో పుట్టి.. నిజామాబాద్ జిల్లాలోనే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి.. ఆ తర్వాత ఉస్మానియా యూని వర్సిటీ నుండి బి.ఎడ్., శ్రీ వెంకటేశ్వర యూని వర్సిటీ నుండి ఎం.ఏ, ఆంధ్రా యూనివ ర్సిటీ నుండి పి.హెచ్‌డీ, డిగ్రీలు సంపాదించారు. 'ఆదర్శ వనిత', 'ది బెస్ట్ అవుట్ స్టాండింగ్ విమెన్ ఎంట్రప్రెన్యూర్', 'డోయెన్', 'బెస్ట్ ఎజుకేషనిస్టు'... అవార్డులను సొంతం చేసుకోవడం విశేషం ! అమృతలత అపురూప అవార్డులను ఏర్పాటు చేసి ఎంతోమంది కళాకా రులను - సాహితీకారులను సత్కరించిన ఆమె.. సాహిత్య సామాజిక - సాంస్కృతిక - కళారంగాల్లోని ప్రముఖులను తమ కార్యక్రమాలకు ఆహ్వానించి ఉచిత రీతిన సత్కరించి తమ సహృదయతను చాటుకోవడం విశేషం.. నిగర్వి, స్నేహ శీలి, మృదుభాషిణి, 'అలుపె రుగని అల'గా స్నేహితులతో సదా అభినందన చంద నాలు అందుకునే అమృతలత గారి శేషజీవితం ప్రశాం తంగా కొనసాగాలని కోరుకుందాం.. మామిడిపల్లిలో పచ్చని ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన పరిసరాల్లో అందమైన దేవాలయాన్ని నిర్మించి.. సువిశాలమైన గదులతో పదిహేను వందల మంది కూర్చునే విధంగా ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటుచేసి తమ సహృదయతను చాటుకున్నారు.

'అమృతవర్షిణి' పేరుతో పత్రికను అన్ని హంగులతో నిర్వహించినప్పటికీ సిబ్బంది సహకారం సరైన రీతిలో అందనందువల్ల అన్నీ వుండి పత్రికకు స్వస్తి చెప్పే పరిస్థితులు సృష్టించబడటం దురదృష్టకరం.

బహుముఖీన ప్రజ్ఞలతో వివిధ రంగాల్లో రాణిస్తున్న డా॥ అమృతలత గారిని రాజకీయ రంగంలోకి ఆహ్వా నించి ప్రజల కు మరింత సేవచేసే భాగ్యం కలిగించాల్సి ఉంది. పాలనా నుభవం, వ్యవస్థా ప్రియత్వం.. నిర్వహణా సామర్థ్యం అన్నిం టికీ మించి సమాజం పట్ల సమగ్ర అవగాహన ఉన్న అమృత లత గారిని రాజకీయం రంగంలో చూడాలని వారి అభిమా నుల ఆకాంక్ష నెరవేరాలని కోరుకుందాం.

అమృతలత గారి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకంగా ఉండేలా రంగు రంగుల చిత్రాలతో అందంగా స్వీయచరిత్రను తీర్చిదిద్దిన సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేద్దాం.. అందరు చదివి స్ఫూర్తిని పొందదగిన గ్రంథమిది ! ప్రతి గ్రంథాలయంలో ఉండదగిన గ్రంథమిది!

ప్రతులకు : డా॥ అమృతలత విజయ్ హైస్కూల,
ముబారక్‌నగర్,నిజామాబాద్ - 503 003.
9848868068



అమృతలత లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత

అపురూపఅవార్డు గ్రహీతలు-2015



అమృతలత అవార్డు గ్రహీతలు - 2016

అపురూప పురస్కార గ్రహీతలు- 2016



అమృతలత అవార్డు గ్రహీతలు-2017

అమృతలత-అపురూప పురస్కారాలు-2017

అపురూప పురస్కార గ్రహీత

అపురూప ప్రోత్సాహక అవార్డ్

అమృత లత అవార్డ్ గ్రహీతలు 2018

అపురూప అవార్డ్ గ్రహీతలు 2018



అమృతలత అవార్డు గ్రహీతలు-2019

అపురూప అవార్డు గ్రహీతలు-2019



అమృతలత అపురూప అవార్డ్ 2020-21

అపురూప అవార్డ్ గ్రహీతలు 2020-21

## ఎందుకు భయపడతాం?

పాముకు...
ఎందుకు భయపడతాం?
కాటు వేస్తుందేమోనని
ప్రాణం తీస్తుందేమోనని...!

చీమకు దోమకు తేలుకు...
ఎందుకు భయపడతాం?
కుడతాయేమోనని కుట్టి
రక్తం త్రాగుతాయేమోనని...!

మృత్యువుకు...
ఎందుకు భయపడతాం?
ఈ క్షణమే వచ్చి
ఈడ్చుకు పోతుందేమోనని...!

అప్పులవాడికి...
ఎందుకు భయపడతాం?
తీసుకున్న అప్పులు తీర్చకపోతే
ఎక్కడ నలుగురిలో
నవ్వులపాలై పోతామేమోనని...!

అగ్నికి...
ఎందుకు భయపడతాం ?
కాల్చి బూడిద చేస్తుందేమోనని...!

యుద్ధానికి...
ఎందుకు భయపడతాం?
రక్తం ఏరులై పారుతుందేమోనని...!

గురువుకు...
ఎందుకు భయపడతాం?
తప్పుచేస్తే తప్పక శిక్షిస్తాడేమోనని...!

మరి అమ్మానాన్నలకు
ఎందుకు భయపడం? మనం
ఎన్నితప్పులు చేసినా
వారు క్షమిస్తారని...!



-పోలయ్య కూకట్లపల్లి
9110774502

## రైతుల మెడలకు ఉరి తాళ్ళు

విద్యుత్ మోటర్లకు మీటర్లు
రైతన్నల మెడలకు ఉరి తాళ్ళే
మోట కొట్టి ఏతం పెట్టి
పండించే రోజులు ఏనాడో పోయాయి
ఆకాశం వైపు చూసీ
వానలు కురిసే వర్షం పై ఆదారపడే
కాలం కాలగర్భంలో కలిసింది
మోటర్ లేని బోరు లేదు
కరెంట్ లేనిదే కాలువ పారదు
కాలువ పారందే పంట పండదు
వ్యవసాయానికి ఆయువు పట్టు
ఇప్పుడు విద్యుత్తు మోటర్లు
సబ్సిడీ సహాయం ఎత్తి వేసి
నేరుగా నగదు బదిలి పథకమంట
ఎద్దు మూతికి చిక్కం కట్టి మేత వేసినట్టు
ఆవు మూతికి బుట పెట్టి
దాన తినమన్నట్టు కుడితి తాగమన్నట్టు
ప్రభుత్వాలు పాలకులు
సబ్సీడినే ఎత్తి వేయుటకు
ఏసిన ఎత్తే నగదు బదిలి
నాలుగు రోజులు డబ్బులు చేతులో పెట్టి
చేతులు దులుపుకుంటుంది
తర్వాత అసలు రూపాన్ని ప్రదర్శిస్తుంది
యూనిట్ల లెక్కన కరెంట్ కాల్చాలంటది
లీటర్ల కొలతన నీళ్ళు వాడాలంటది
పంట పంటను పట్టి నేల నీళ్ళు తాగుతుంది
కడుపునిండా నీళ్ళు పట్టిస్తైనె
కండ్ల ముందు పంట అగుపిస్తది
మోటర్ గొంతు మీద మీటర్ కత్తిని మోపి
నగదు బదిలి నాటకమేంది
మెట్టు మెట్టగా సబ్సీడికి ఎగనామం పెట్టి
అన్ని సబ్సీడిలు ఎత్తి వేసినట్టే
రైతు ఉచిత కరెంట్ కు
పంగనామాలు పెట్టుటకు పన్నాగం
మోడీ మెడలనే వంచిన కాడీ మేడీకి
నగదు బదిలి కుట్రను దున్ని వేయ
నాగండ్లకెంత పని
పోరు పధునెక్కిన కర్రు నాగలి
నీరు కొరకు మరో మారు పోరుకు సిద్ధం
ఉచిక కరెంట్ రక్షణకై
ఉద్యమ తుఫాను రేగనుంది
నగదు బదిలి రద్దుకై రైతు యుద్ధం మొదలు
కానుంది కాసుకోండి పాలకులారా!
తిండి పెట్టెవాన్ని తిప్పలు పెడితే
పుట్టగతులు వుండవు ప్రభుత్వాలకు!!



-ఉప్పెన
8106073661

## మన భాష ఘోష

అందమైన మన భాష
అంధమౌతున్నది
ఆంధ్రమైన మన భాష
అన్యము వింటున్నది.

అజంతాల మన భాష
అచ్చులెతుకుతున్నది
దిగంతాల మన భాష
దిక్కులు చూస్తున్నది

అమ్మ భాషలో పిలుపు
కమ్మదనాన్ని తెలుపు

అన్య భాషపై వలపు
ధన్యత నొందని తలపు

భాష లేని వాడు వాసికెక్క లేడు
భాష లేని నాడు బోసిపోవు చూడు



-వెంకు సనాతని
9052596425

## వలసల అందాలు

పసందైన పాటలు పాడుతూ..
దేశ సరిహద్దుల్ని చెరుపుతూ..
మబ్బులతో ముచ్చటిస్తున్నాయ్
అందంగా ఎగురుతూ..వాలుతూ..
కిలకిలారావాల వీనుల విందు చేస్తూ..
కమనీయ దృశ్య రూపమిస్తున్నయ్ !

పరదేశీ వలస పక్షుల వరుసలు..
ఆకాశాన్ని అలంకరించిన గుంపులు..
ఆహ్వానించని అపురూప అతిథులు
వయ్యారంగా విహంగ వీక్షణం చేస్తూ...
మా ఊరి నిండు చెరువు గట్టుపై..
ఊడల మర్రి కొమ్మలపై వాలి సేదదీరాయ్ !

అనంత దూర లక్ష్యాలు చేరామని..
మురిపెంలా ముద్దు ముచ్చట్లాడుకుంటూ..

చెట్లకు పువ్వుల్లా వీనుల విందు చేస్తున్నాయ్
వలస పక్షుల్ని ఆలింగనం చేసుకొని..
అందాల విందుల్ని ఆసాంతం ఆశ్వాదిస్తూ..
అంతరించకుండా అక్కున చేర్చుకుందాం !

జీవ వైవిధ్యతకు పట్టాభిషేకం చేస్తూ..
పర్యావరణ పందిరికి పక్షుల తోరణాలు కట్టి..
ప్రకృతి మాత పాదాలకు ప్రణమిల్లుదాం
వలస పక్షుల ఐక్యతారాగాలాపనలు
దేశాల మధ్య రాయబార వారధులు
వసుదైక కుటుంబ భావనల విత్తులు !



-మధుపాళీ
9949700037

## జలమేరా అన్నిటికీమూలం

మిత్రమా.......
పుడమి గర్భాన నీరు దాగి
ఉన్నట్టే నీ దేహమంతా
జలమయమని తెలుసుకో,
నవ్వినా ఏడ్చినా కన్నీళ్లే వస్తాయి,
భూమిలో నీరు కరువైపోతే
నీరే లేని నీ దేహంలో
కన్నీటికి కూడా తావు లేదు ,
జలాన్ని దుర్వినియోగం చేయకు,
నీ నిర్లక్ష్య ధోరణి వలన
నీటిని కొని త్రాగే దుస్థితి
దాపురించింది,
జలమే బలమని..
జలమే ధనమని..
జలమే జీవనాధారమని
తెలుసుకో నేస్తం,
జలాన్ని కాలుష్యానికి
గురి చేయకు ,
భగవంతుడు సైతం
నీటిని ఆశ్రయించే
మనుగడ సాగిస్తున్నారు,
పశుపక్ష్యాదులను సైతం
రక్షించే అమూల్యమైన
నీటి సంపదను ధనాన్ని
మించి కాపాడుకో ,
జలాన్ని నువ్వు రక్షించు ,
జలం నిన్ను రక్షిస్తుంది ,
జల కాలుష్యాన్నినివారించు,
నువు జన్మించినది మొదలు
తిరిగి పుడమి గర్భంలోకలిసే
వరకూ నీటి నాశ్రయించే
మనుగడ సాగిస్తున్నావు
ప్రతీ నీటిబొట్టు విలువ ఎంత
టిదో గ్రహించ గల్గిన నువ్వు
జలమేరా అన్నిటికీ మూలం'
ఆ జలం విలువ తెలుసు
కొనుటె మానవ ధర్మం అని
దేశ నలుదిశలా ఎలుగెత్తి చాటు



-రాయవరపు సరస్వతి
7989665525

## శ్రామిక, కర్షక సౌభాగ్యం కోసం అక్షరయజ్ఞం- దేవానంద్ నాగెల్ల

**"అమ్మా! ముంబాయి నగరమా!**
**ఎక్కడో పుట్టి పెరిగి.. దిక్కులేక**
**పొట్ట చేత పట్టుకొని వచ్చిన**
**ప్రతి మనిషిని చేరదీస్తాను**
**ఏ ఒక్కరు పస్తులుండకుండా..**
**కడుపునిండా తిండిపెడతావు"**






అంటారు అక్షరయజ్ఞం సంపుటిలో 'ఏవానంద్ నాగెల్ల తెలంగాణ పల్లెల నుండి మహానగరం అయిన ముంబయికి వలస వెళ్లిన హృదయిలలో, కవులు, రచయితలు వుండటం ఆ మట్టికి వున్న గుండెల్ని కదల్చగల ప్రేమ స్పర్శ కారణం. కవిగా దేవానంద్ వల్లెను ఎంతగా ప్రేమించారో, ముంబాయిని అంతగా అక్కున చేర్చుకొన్నారు. ఈ కవితా సంపుటిలో వున్న 37 కవితలు మానవత, ఆర్తి, ప్రేమతత్త్వం, నిర్వేదన, జ్ఞాపకాల అనుభూతులు, ఉద్వేగ ఉత్తేజాలతో తొణికిసలాడుతున్నాయి. 'మా అవ్వ' కవితలో తరం మారుతున్న కొద్ది

**అవ్వా అమ్మ అయింది**
**అమ్మ మమ్మీ అయింది**
**మమ్మీ మామ్ అవుతుంది**
**అవ్వా అనిపిలిస్తేనే నాకు తృప్తి..**

**అవ్వా... అవ్వా..** అంటారు. 'అడ్డాకూలీ' లో కార్మికుల జీవితాలలో వెలుగు 'ఉద్యమా లు'లో నీతులు చెప్పే బడానేతల కళ్ళు తెరిపించడం, 'ఫ్యాషన్'లో యువతకు మేలుకొలుపు, అందరికీ ముద్దు అయిన 'సెల్ ఫోనవ్వ' 'తెలంగాణ'లో దళిత, బహుజనుల, త్యాగధనుల ప్రస్తావన 'ఎలక్షన్లు'లో ప్రజాగ్రహ జ్వాలలకు జాగ్రత్త పడమని హెచ్చరిస్తారు. ఎప్పుడో చాలాకాలం నుండిరాసి పెట్టిన కవితలు కూడా ఈ సంపుటిలో చోటు చేసుకొన్నాయి. వర్తమాన స్థితిగతుల నుండి శవరాజకీయం, కుహనా లౌకికవాదం వరకు చరిత్రలోని చీకటి రాజ్యం ప్రస్తావిస్తూ, తొత్తుగాళ్ళకు, వక్రబుద్ధులకు కాకుండా వీరసైనికులకు వందనం చేయమంటారు. ప్రశ్నించి, నిలదీసి, ధర్మాగ్రహంతో అక్షరయజ్ఞం కవితా రూపకంగా సమాజాన్ని చైతన్యవంతంగా స్పందింపచేస్తోంది.

**ప్రతులకు:** దేవానంద్ నాగెల్ల
ఫ్లాట్ నుఎం.సి-407, ప్రిన్స్‌పార్కు బిల్డింగ్, పిఎంజిపి కాలనీ ఎదురుగా
మనోహర్‌జోషి కాలేజ్ వద్ద
సియాన్ వెస్ట్ ముంబాయి
మహారాష్ట్ర-400 017.
సెల్: 9820277219
9136093939



-జయసూర్య
సెల్: 9014948336
9440664610

## నేను ఓటరుని

అందరికి తెలిసేలా
ఒక్క రూపాయి ఇచ్చి
ఎవరికి తెలియకుండా
వంద రూపాయిలు లాక్కొనే
వ్యవస్థను చూసి
నాకెందుకులే అనుకునే ఓటరుని

పథకాల పబ్బం గడుపుకుంటూ
ఉపాధి లేకపోయినా
పూట గడిస్తే చాలులే
పండుగ అనుకునే సాధారణ ఓటరుని

సబ్సిడీలు లేక
పంట చేతికి రాకపోయినా
ఏడాదికొకసారి వేసే నగదుని చూసి
మురిసిపోయే రైతు ఓటరుని

బాధ్యతలను నెత్తినేసుకుని
రావల్సిన బకాయిలు ఇవ్వకున్న
హక్కులను కాలరాస్తూ
ఉద్యమాలను పరిహసిస్తున్న
జీతం సకాలంలో వస్తే చాలులే
అనుకునే ఉద్యోగ ఓటరుని
పని లేక పరేషాన్ అవుతున్న
రేషన్ లో ఇచ్చి నిత్యవసరాలతో
సర్దుకుపోతున్న శ్రామిక ఓటరుని.

చదువుకు తగ్గ ఉద్యోగం లేకపోయిన
నాయకుల గుప్పించిన హామీలకు
కళ్ళల్లో వత్తులేసుకుని
చకోర పక్షిలా నిరీక్షిస్తూ
కన్నవారికి భారమవుతున్న
విద్యార్థి ఓటరుని.

ఆశల పల్లకీ మోస్తూ
ఉచిత హామీలకు బానిసవుతూ
నాలాంటి ఓటరు ఉన్నంతవరకు
కొత్త నాయకులు
పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉంటారు



-కయ్యూరు
బాలసుబ్రమణ్యం
9441791239

## శరశ్చంద్రికలు

నవ్వనుకుంటావు నీనవ్వు మల్లెవలె
స్వచ్ఛమైనదని ఏ నలుపూ లేనిదని
ఏమో ఎక్కడో ఓరెక్క కొంచెం రంగుమారి
పేలవంగా ఉండవచ్చు
ఓసారి ఆత్మవిమర్శన గావించుకో...

నువ్వనుకుంటావు నీ మాట గలగలపారే
సెలయేరులా తీయనైనదని
నీ పలకరింపుల రవళులతో
ఎందరి హృదయాల
దాహార్తినో తీర్చుతున్నానని
ఏమో ఎక్కడో ఏమలుపు కాడనో
ఉప్పు నీరు కలిసి
పలుకు వెగటు పుట్టిస్తుందేమో

ఓసారి పరికించుకో...

నువ్వనుకుంటావు నీవు నడిచే దారిలో
అడుశరశ్చంద్రికలువులన్నీ నీడలనే పరిచి
నీతో వచ్చేవారికి
భరోసాను పంచుతుంటాయని
ఏమో ఓసారి ఆలకించు
ఆ చెట్ల ఆకులేమైనా రాలిపోయి
ఎదలో వడగాడ్పు సవ్వడులు
నింపుతున్నాయేమోనని ...

నీ నవ్వెంత స్వచ్ఛమైనదైనా
నీ మాటెంత తీయనైనదైనా
నీ అడుగులెంత భరోసావైనా
హాయిని పంచే చెట్లకు పట్టే చీడవోలే
నీప్రమేయం లేకుండానే నీ మనసుకు అంటె
పంకిలాన్ని నీలోకి నిన్ను ఒంపుకోని
అంతఃకరణ శుద్ధి గావించుకో...

అప్పుడన్నీ హేమంతరాగాలే వాసంతగీతాలే
నీహృదిలోనిండి శరశ్చంద్రికలను వెదజల్లుతూ
భరద్వాజంబుల కిలకిలలతో



-వకుళ వాసు
9989198334

## కొండ వాసుల జీవనం

కొండలలో కోనలలో
కారుచీకటి వెన్నెలలో
కారడువుల కౌగిటిలో
కొండవాసుల నివాసం
కాయకష్ట జీవనం.
ప్రకృతి ఒడియే ఆలయం
ఫలం కోరని నివేదనం
పశు పక్షాదులే నైవేద్యం
పండుగలలో నృత్య గీతం
పరవశానికి ఆనవాలం.
అభంశుభం తెలియని అమాయకత్వం
అలుపెరగని ఆదివాసుల అంతరంగం
అహం అంటని ఆనంద నిలయం
అక్షర శూన్యుల అపూర్వ హృదయం.

అడవి జంతువులతో సహజీవనం
ఆత్మ విశ్వాసమే వారి ఆయుధం
ఆహ్లాదకరమైన ఆరోగ్య సూత్రం
ఆధునికత తెలియని మరో ప్రపంచం.
మలినం కాని మధుర భాష్యం
మమత నిండిన మానవత్వం
మరులు కొలుపు మట్టి పరిమళం
మన్యం జనుల నిత్యజీవితం.



- కందాళం రజనీకృష్ణ
సెల్:9487708043

## పదిలం

భయం వద్దు
చదువు ఒక సమస్య కాదు
జీవితంలో అంతర్భాగం
10 తప్పిన పదిలం
ఇంటర్ తప్పిన ఇడియట్
కావు
భవిత ఇంకెంతో ఉంది
ర్యాంకుల పేరుతో
ఒత్తిడికి గురి కాకు
అపజయమే విజయానికి
నాంది
తల్లిదండ్రులు ఇతరులతో
పోల్చడం మానండి
భగవంతుడు ప్రతి వ్యక్తి
ఒక కళ ఇస్తాడు
ప్రయత్నించండి
ఫలితాన్ని మర్చిపోండి
100 శాతం సాధించి వృధా
తిరుగవచ్చు
ఫైల్ అయిన స్థితిమంతుడు కావచ్చు
మార్కుల యంత్రాలుగా
మరవద్దు
భవిత ఎంతో అందమైంది
ఆత్రుత నిర్ణయాలు వద్దు
అవకాశాలు ఎన్నో ఉన్నాయి
ఆశగా బతుకుదాం
విశ్వాసం ఊపిరిగా సాగుదాం
నమ్మకమే పెట్టుబడిగా
కొనసాగుదాం



-వి.శేషారావు
9440408080

## అన్న ప్రేమ

(కథ)

భ్రమరాంబ పురంలో సోమన్న రంగమ్మ అనే దంపతులు ఉండేవారు వీరు వ్యవసాయం పైన ఆధారపడి జీవించే వారు. వీరికి ఇద్దరు అబ్బాయిలు జీవన్, భావన్. భ్రమరాంబ పురానికి మూడు కిలోమీటర్ల దూరంలో పాఠశాల ఉండేది .జీవన్ భావన్ 4,6 తరగతులు చదువుతున్నారు. ప్రతిరోజు ఉదయం మూడు కిలోమీటర్లు సాయంత్రం మూడు కిలోమీటర్లు నడుస్తూ విద్యాభ్యాసం చేస్తూ ఉండేవారు.

అది వేసవి కాలం భానుడి తాపం తట్టుకోలేక పక్షులు జంతువులు సైతం దాహంతో అల్లాడుతున్నాయి. చెట్లు వెలవెలబోతున్నాయి. మధ్యాహ్న పాఠశాల కావడం వల్ల మిట్టమధ్యాహ్నం వేళ నడిచి ఇంటికి రావలసి వచ్చేది జీవన్ భావన్. వీరితో పాటు వీరి వయసు పిల్లలు దాదాపు 10 మంది దాకా నడిచి వెళ్ళి వచ్చేవారు.

ఏప్రిల్ మాసాన ఒంటిపూట బడులు తర్వాత పిల్లలు నడుచుకుంటూ భ్రమరాంబ పురం వైపు వస్తున్నారు. అందరికీ దాహం వేస్తుంది. చెమటలు కారుతున్నాయి .నిలువ నీడ లేదు ఆ దారి వెంట. జీవన్ నోరు పిడచ కట్టుకు పోతుంది ఎవరి దగ్గర నీరు లేదు. పిల్లలందరికీ దాదాపుగా అదే పరిస్థితి అటువంటి సమయంలో కాలికి రాయి తగిలి చెప్పు కూడా తెగిపోయింది. జీవన్ చెప్పులు లేకుండా మండుటెండలో నడుస్తూ కళ్ళు బైర్లు కమ్మి కిందపడిపోయాడు ఒళ్ళంతా చెమటతో తడిసి ఉంది భావన్ తమ్ముడిని ఎత్తడానికి పరిగెత్తాడు. జీవన్. ...జీవన్ అంటూ పిల్లలందరూ గుమిగూడారు....

భావన్ తమ్ముడిని కుదుపుతూ పిలుస్తున్నాడు.. జీవన్‌లో జీవం లేదు. సోమన్న, రంగమ్మలు లబోదిబోమంటూ ఏడుస్తున్నారు..ఎవరెవరో వచ్చారు.కొందరు ప్రభుత్వాన్ని తిట్టారు.మరికొందరు తల్లిదండ్రులను తిట్టారు...మరికొందరు ఓదార్పు మాటలు చెప్పి జీవన్‌ని మట్టిమరుగు చేసి వెళ్ళారు...భావన్ కళ్ళలో జీవన్ మరణం నిలిచిపోయింది.తమ్ముడి ని వదిలి క్షణం ఉండని భావన్ ప్రపంచం శూన్యమైంది.

ఎప్పుడూ స్తబ్ధుగా కూర్చుంటున్న భావన్ ను చూసి రంగమ్మకు గుబులైంది.. పెద్దవాళ్ళ సలహాతో భావన్ ను తీసుకొని పట్నం వెళ్ళారు.. డాక్టర్ కౌన్సెలింగ్ ...స్థలం మార్పిడి వలన క్రమంగా భావన్‌లో మార్పొచ్చిందనుకున్నారు.కాని తమ్మునిపై గల ప్రేమ భావన్ మరువలేక పోయాడు.విద్యాభ్యాసంలో భాగంగా ఎండతీవ్రతకు గల కారణాలు.. వాటిపరిణామాలు.. వాటి వలన కలిగే అనర్థాలపై లోతైన పరిశోధన చేస్తూ పెరిగి పెద్దవాడయ్యాడు.ఎండ లు వలన అనర్థాలు తగ్గించ దానికి మార్గాలను అన్వేషించి సఫలం అయ్యాడు..ప్రముఖ వాతావరణ శాస్త్ర వేత్త అయ్యాడు...

ఉద్యోగం చేస్తూనే...తన ఊరి వాళ్ళను, అలాగే వాలంటీర్లును ఒక చోట చేర్చి రోడ్డు కిరువైపులా చెట్లునాటించడం, వేసవిరోజుల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయటం, ఇంకుడు గుంతలు త్రవ్వించడం చేస్తున్నాడు..తన స్వంత ఖర్చులతో.. ప్రజలకు ఎండ తీవ్రత పెరుగుటకు గల కారణాలు తెలియజేస్తూ కరపత్రాలను అందిస్తూ ఎండ తీవ్రత తగ్గించడంలో నీటిమట్టం పెంచడంలో మన కర్తవ్యాలను గుర్తు చేస్తూ వివిధ రకాల కార్యకలాపాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాడు.

*(జీవన్ లా మరో జీవన్ మధ్యలో తనువు చాలించకూడదు అను సదుద్దేశంతో...మనం భావన్ తో చేతులు కలుపుదామా... పిల్లలూ..)*



-సి. హేమలత
9666779103

పుస్తక సమీక్షలు

## ఎదలోనిమువ్వ-నెత్తుటిబువ్వ

హితేన సహితం సాహిత్యం" అని ఆర్యోక్తి. అంటే సాహిత్యం ఎప్పుడూ హితాన్ని కలిగిస్తుంది. కావ్యం,పురాణం, నవల, నాటకం ఇలా ఏ ప్రక్రియ అయినా పద్యమైనా, వచనమైనా చివరకు ఆధునిక కాలానికి చెందినటువంటి వివిధ సాహితీ ప్రక్రియలైనా అన్నీ కూడా పాఠకున్ని రచయిత తన భావనా ప్రపంచం లోకి తీసుకు వెళ్లి సమాజంలో ఉన్న కుళ్ళుని కడిగి వేస్తూ సర్వమానవ సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందమయ ప్రపంచాన్ని ఆవిష్కరించేలా మార్గోపదేశం చేస్తాడు. వర్ధమాన రచయిత శ్రీ కావేటి రంగనాయకులు వృత్తిరీత్యా ఆంధ్రభాషోపాధ్యాయుడు. ప్రవృత్తి సాహితీ వ్యవసాయం. ఈ సేద్యం లో తాను పండించిన 92 కవితలను ఒక మాలగా కూర్చి ' నెత్తుటి బువ్వ 'అనే పేరుతో మనకు అందించారు. నెత్తుటి బువ్వ అనే శీర్షిక కనిపించగానే మన మనస్సుకు ఈ పుస్తకంలోని కవిత్వమంతా లోకంలో జరుగుతున్న అన్యాయాలకు,అక్రమాలకు, దౌర్జన్యాలకు బలి అయిపోయిన పీడిత తాడిత జన ఘోష అలా అనిపిస్తుంది. అయితే ఇది కేవలం ఆ భావజాలానికి సంబంధించిన కవితా సంపుటి కాదు. ఇది రచయిత నెత్తుటి లో ప్రవహించిన, ప్రవహిస్తున్న పెల్లుబికిన వివిధ అంశాలపై వచ్చిన భావజాల సంపుటి.






ఈ సంపుటిలో వున్న అన్ని వచన కవితలు ఒక్కొక్క పేజీ పరిమాణంలోనే ఉండి పాఠకులకు చదవటానికి ఎంతో హాయిగా సౌఖ్యంగా సాగుతాయి. కవితలలోని ఈ విషయాన్ని బట్టి మనం ఈ కవితలను వర్ణనాత్మక మైన కవితలుగా, ప్రబోధాత్మకమైన కవితలుగా, ఆత్మాశ్రయ కవితలుగా, ఆధ్యాత్మిక భావజాల కవితలుగా, ప్రణయభావ కవితలుగా, దేశ భక్తి భావ కవితలుగా మరియు వ్యావహారిక సమకాలీన సమాజంలోని వివిధ అంశాలకు సంబంధించిన కవితలుగా పరిశీలించవచ్చు.

1.వర్ణనాత్మక కవితలు:
ఈ విభాగం కింద రంగు రంగుల హరివిల్లుల పండుగ(14), విశాల భారతం(17), ప్రజ్ఞాచక్షువులు(23), చెదిరిన కలలు(32), అజంతభాష నా తెలుగు భాష(29), మధుర స్మృతులు(43), జ్ఞాననిధి(49),మేలుకొలుపు(54),ఉగ్గుపాల తెలుగుభాష(65) మొదలైన వారిని ఉదహరించవచ్చు. వీటియందు ఆయా అంశా లకు అనుగుణంగా సముచితమైన మనోహ రమైన వర్ణనలతో కవిత్వం సాగుతుంది.

2. ప్రబోధాత్మక కవితలు :
ఈ విభాగం క్రిందుగా కుల మత రహితానికై(26), సహన మూర్తి(38) మానవత్వమా మేలుకో(47), ఓటేకరవాలం (48), భావి భారతం- బాలప్రబోధం(52), మేలుకొలుపు(53),ఓ మానవా!మారవా! (63), యువతా ఎటునీ భవిత(80) మొదలైన కవితలను ఉదహరించవచ్చు ఎందుకంటే వీటన్నింటిలోనూ సమాజానికి ఒక మార్గనిర్దేశం చేస్తూ నిరాశలో నిస్పృహలోకృంగిపోయినటువంటివారిని సమాజంలో ఉన్న చెడును తొలగించి భవితపై ఆశను కలిగించి సన్మార్గంలో నడిపించే చేసే ప్రయత్నం చేశాడు.

3.దేశభక్తి కవితలు:
ఈ విభాగం క్రింద ధీరులకు వందనం (19),రివ్వున నింగికెగసిన ధ్వజము (30),భారతకలికితురాయి (33)భారత మహా దార్శనికుడు(34),అజాతశత్రువు పివిగారు (39), ఉక్కుకవచధారి(46) వంటి కవితలను ఉదహరించవచ్చు.

4.ఆధ్యాత్మిక కవితలు:
ఈ విభాగంక్రిందుగా క్రిందుగా లయకారుడు(22), దాశరథి(35) సన్మార్గన్వేషి(56),లోకరక్షకుడు(65), అమ్మలగన్నయమ్మ(98) వంటి వాటిని ఉదహరించవచ్చు వీటన్నింటిలో కూడా మానవుని యొక్క జీవన పరమార్థమైన మోక్ష సాధనకు అవసరమైన భక్తిమార్గాన్ని భగవత్ తత్వాన్ని తెలిపే ప్రయత్నం చేశారు.

5.ప్రణయ భావ కవితలు:
ఈ విభాగం క్రింద సొబగుల వల(60), ప్రకృతిసౌందర్యం(61), రజనీశ్వరుడు(55), ఆకర్షణ(68) వంటివాటిని పేర్కొనవచ్చు. మానవ జీవిత గమనం లో ప్రేమకు, శృంగారానికి ఉన్న విలువ అంతా ఇంతా కాదు.అయితే అమలిన మధుర రసరమ్య శృంగారభావనలను మనస్సుకు ఆకట్టుకునే విధంగా ప్రణయ గీతాల మాదిరిగా ప్రణయ భావాన్ని మనసులో ఆనందం అనుభూతిని కలిగించే విధంగా ఈ కవితలలో వారి కలం నర్తనం చేసింది.

6. సమకాలీన విషయ కవితలు:
సాధారణంగా రచయిత అనే వాడు తాను జీవించిన కాలం లోని తన సమాజంలో గల జరుగుతున్న అనేకమైన విషయాలకు స్పందిస్తూ తన యొక్క భావనలకు అక్షర రూపం కలిగిస్తూ ఉండటం పరిపాటి. ఆ కోవలో రంగనాయ కులు కూడా నిరంతరం తన చుట్టూ ఉన్న సమాజంలోని సంఘటనలను, వ్యక్తులను, పరిస్థితులను పరిశీలించి ఆయా సందర్భా లకు తగినట్టుగా తన యొక్క మనోభావాలను అభ్యుదయ పథకానికి అనుగుణంగా కార్మికుల కన్నతల్లి(40) సెల్యూట్ డాక్టర్స్ (41), జగత్తులో జిత్తులు(58),హాలికుని ఆవేదన(59) సెల్ మోహనరంగా(78) వంటి కవితల్లో నిక్షిప్తం చేశాడు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ పుస్తకం వంద పేజీల లోపు వున్న వచన కవితా సంపుటి అయినప్పటికీ అనేక అంశాలను ముఖ్యంగా పంచభూతాలను, లలిత కళలను, తెలుగు భాష గురించి తన మనసులో తాను పొందిన అపూర్వ అనుభూతులను చిన్న కవితలు గా మనకందించాడు. అంతేకాదు తెలుగు భాషకు ప్రాణం పోసి ఈ నాటి వారికి అందించినటువంటి అనేక మంది మహా కవుల గురించి సహజంగానే తెలుగు భాషాభిమాని గా కవికోకిల(16), యుగ కర్త (35), గరిమెళ్ళ సత్యనారాయణ(37), ఆదికవివాల్మీకి(45), విశ్వమానవుడు-సినారె(75) వంటి కవితలలో వారి యొక్క రచన వైవిధ్యాన్ని, తెలుగుభాషకు వారు చేసిన సేవలను అందంగా వివరించటం జరిగింది. అంతేకాకుండా రచయతన కొన్ని కవితల్లో ఆత్మానుభూతులను ప్రకటించడం చూడవచ్చు.మచ్చుకు మధురస్మృతులు(43), వానలోనేను(70) మొదలైనవి. సమాజపు కుళ్ళును కడిగేసే స్పందనకు ప్రతీకలుగా పంచముని స్వరం(84), పేదోడి ఆకలి పోరాటం(85), నెత్తుటిబువ్వ(88) నిలుస్తాయి.

'వాక్యం రసాత్మకం కావ్యం' అని మన లాక్షణికుల ఉవాచ. అంటే ఒక రసాత్మకమైన వాక్యమే కావ్యంలా పరిగణింప బడుతుంది. ఇందులో అన్నికవిలు తమ యొక్క సౌరభాలను వెదజల్లుతున్నాయి. అలా ఈ పొత్తం లోని కవితలలో ప్రతి చోట కవి యొక్క భావనాశక్తి అక్షర రూపం దాల్చడమే కాకుండా మనోహరమైన కవితావాహినిగా ప్రవహించి మనసులకు అనిర్వచనీయ పఠనానుభూతిని కలిగిస్తుంది. ఉదాహరణకు సురభి(9) కవితలో 'గుండెల్లో గునపం దింపిన ఆదర్శమూర్తి', ఓ మానవా మద్యం మానుకో! మానవత్వాన్ని చేరుకో(15),కవికోకిల(16) కవితలో అంటరానితనం ఉప్పెనకు ఎదురేగి, నావికుడు(18) అన్న కవితలో 'నాన్న త్యాగాలు చెదరని మధుర జ్ఞాపకాలకు నిలువెత్తు దివిటీలు,ప్రజ్ఞాచక్షువులు(23) కవితలో'చుక్కలలిపే జగన్నాథరథచక్రాలు అవేనవభవితకు చైతన్యకరదీపికలు, దాశరథి(35) లోని శ్రీ రామా నీ నామమే పరమ పవిత్ర జపమాల వంటి పంక్తులు కవితా సౌందర్యంతో అలరారుతూ ఉన్నాయి.

ఇలా చెప్పుకుంటూ వెళితే ఎంతయినా చెప్పవచ్చు. పుస్తకం మీ చేతుల్లో ఉంది.అందరూ హాయిగా,ఆనందంగా చదివి రచయిత యొక్క భావ సౌందర్యాన్ని మీరు అనుభూతి చెంది ఆ కవితాస్వాదనలో తన్మయత్వం అవుతారని భావిస్తున్నాను. అయితే పుస్తక ప్రచురణ విషయంలో అక్షర దోషాలు అక్కడక్కడ ఇంకా కనిపిస్తూనే ఉన్నాయి వాటిని తొలగించుకుంటే పుస్తకం మరింత బాగా పాఠకుల చేతులలో శోభిస్తుందని చిరు భావన.మరొక విషయం చాలా కవితలలో ప్రథమ ఉత్తమ పురుషుల మధ్య అన్వయం లేకపోవడం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇది రచయితకు రెండవ పుస్తకమే కాబట్టి భవిష్యత్తులో ఆ చిరు లోపాల్ని కూడా సవరించుకుని మంచి సమగ్రమైన భావ వ్యాకరణ యుక్తమైన ఆ కవితా వ్యవసాయాన్ని కొనసాగిస్తారనిఆశిస్తున్నాను.

**ప్రతులకు:**
కావేటి రంగనాయకులు
స్కూల్ అసిస్టెంట్ తెలుగు
జడ్‌పిహెచ్.స్కూల్, చిప్పగిరి
కర్నూలు జిల్లా.



-డాక్టర్ తొగట సురేశ్ బాబు
9490565568

## పాతనోటు

(కథ)

హడావుడిగా అలమార్లోంచి పాతఫోటోలేవో లాగేసరికి ఒక పాత డైరీ కిందపడింది. ఇది ఏనాటిది బాబూ అనుకుంటూ చేతిలోకి తీసుకుంది శ్యామసుందరి. నిజానికి ఆ అలమారులోంచి ఏం కావాలన్నా వాళ్ళాయన రవీంద్ర తీస్తాడు. అప్పుడప్పుడు సర్దుకోడం కూడా అతనే చేస్తాడు. ఎందుకంటే ముఖ్యమైన కాగితాలూ, చిన్ననాటి జ్ఞాపకాల గుర్తులు ఫోటోల రూపంలోనూ పదిలమై ఒదిగినవీ అన్నీ అపురూపంగా అందులో అట్టేపెట్టుకున్నాడు. బాల్యమంటే బహు ఇష్టం.

బాల్యంలో స్నేహాలూ, ఆ స్నేహితాల్లో చెదురుముదురు కోపాలూ, వైరాలూ, వేళాకోళాలూ, ఎగతాళీ, ఎకసెక్కాలూ అన్నీ ఇష్టాలై అల్లుకుపోయిన పందిరిగా మారింది మనసు పెద్దయ్యాక. ఆ పందిరి నీడలో సేదతీరుతుంటాడు అప్పుడప్పుడు. అది మహా ఇష్టం.

ఆ సంగతి శ్యామసుందరికి తెలుసు. అందుకే అవేవీ తను తియ్యదు. అతను చూపించినప్పుడే అతని బాల్యంలోకి తొంగి చూస్తుంది. అవేవీ కూడా ముట్టుకోవద్దనిగానీ, తీసి చూడవద్దనిగానీ అతను ఆంక్షలు పెట్టలేదు. కానీ తీసినవి తీసినట్టు సరిగ్గా మళ్ళీ పెట్టనేమోనని తనమీద తనకే అపనమ్మకంతో అసలు తియ్యదు. ఇటూ అటూగా తను తట్టేస్తే అతని కళ్లముందు తిరుగాడే అతని బాల్యం చెదురుమదురవు తుందని భయం.

చేతిలో ఉన్న డైరీలోంచి ఒక పాత పదిరూపా యిల నోటు జారి కింద పడటంతో ఆశ్చర్యంగా చూస్తూ జాగ్రత్తగా దాన్ని తీసి పుస్తకంతోపాటూ పక్కనే ఉన్న చిన్నబల్లమీద పెట్టింది. తనకి తనే చెప్పుకుంది ఎన్నాళ్ళ కిందటో పెట్టి మరిచిపోయి ఉంటారని.

కాలింగ్ బెల్ మోగడంతో ఎవరో వచ్చారను కుంటూ అలమారు తలుపులు మూసి ఇవతలికి వచ్చేసింది.

రాత్రి భోజనాలయ్యాక అప్పుడు పదిరూపాయల నోటు సంగతి గుర్తొచ్చి గబగబా లోపలి గదిలోకెళ్ళి తీసుకొచ్చింది శ్యామసుందరి. చేతులు వెనక్కి పెట్టుకుంది.

"నేనివాళ మీకు పదిరూపాయిలు బహుమతిగా ఇవ్వదల్చుకున్నాను"

''ఎందుకో కారణం తెలుసుకోవచ్చునా?"

"కారణం ఏమీ లేదు. అయినా పదిరూపాయిలేనా అంత తక్కువా అని అనరేమిటి?"

"అలా ఎందుకంటాను? నా సంగతి తెలుసు కదా నీకు!" నవ్వాడు చిన్నగా..

"అదీ మీరు ఖర్చు పెట్టుకోకపోతే నేను ఖర్చుపెట్టేస్తా" అంటూనే చేతిలో నోటు ముందుకి చాపింది నవ్వుతూ..

అది చూస్తేనే రవీంద్ర మొహంలో రంగులు మారాయి.

"అది అది నువ్వెందుకు తీశావు? నా పాత డైరీలో కదా ఉంది. పైగా ఏదన్నా కొనడానికి ఆ నోటే కావాలా నీకు? అది నేను ఎప్పటికీ దాచుకోవాలి. ఇలా ఇవ్వు" కుడిచేయి చాపాడు రవీంద్ర.

> బాల్యంలో స్నేహాలూ, ఆ స్నేహితాల్లో చెదురుముదురు కోపాలూ, వైరాలూ, వేళాకోళాలూ, ఎగతాళీ, ఎకసెక్కాలూ అన్నీ ఇష్టాలై అల్లుకుపోయిన పందిరిగా మారింది మనసు పెద్దయ్యాక.

అర్థం కానట్టు తెల్లమొహం చేసుకుని చూసింది శ్యామసుందరి. పది రూపాయిలు భర్త చేతిలో పెడుతూ ఎదురుగా సోఫాలో కూర్చుంది.

రవీంద్రకి తన స్నేహితులందరిలో ఎక్కువగా ఇష్టమైనవాడు ఉమేష్. కానీ అతనికి రవీంద్ర మీద ప్రత్యేకమైన అభిమానం అంటూ లేదు. అది బాగా అర్థం చేసుకున్న కానీ రవీంద్ర తెలివితేటల్లో తనకంటే చాలా తక్కువ అనే అభిప్రాయంతో అతనికాస్త ఎడంగానే ఉండాలని చూస్తూండేవాడు ఉమేష్.

డిగ్రీ పూర్తయి కాలేజీ వదిలి ఎవరి ఊళ్ళు వాళ్ళు వెళ్లిపోయేముందు జరిగింది ఆ సంఘటన.

అందరూ విడిపోయే రోజు రవీంద్ర తన పుట్టినరోజని స్నేహితులకి చాక్లెటిచ్చాడు.

హఠాత్తుగా స్నేహితుల్లో ఒకడైన వెంకట్‌కి బహుమతి ఏదైనా కొనిస్తే బావుంటుందన్న ఆలోచన వచ్చింది. అందర్లోకీ అతి నెమ్మదస్తుడైన రవీంద్ర అంటే మొదటినుంచీ కూడా మంచి అభిప్రాయం ఉంది అతనికి. చదువుకి సంబంధించిన తెలివితేటలు ఉమేష్ బుర్రనిండా ఉన్నాయి గానీ మనసు మాత్రం చాలా కఠినం. రవీంద్రకి అఖండమైన తెలివితేటలు లేకపోయినా మనసులో మానవత్వం మెండుగా ఉంది. ఈ విషయం కాలేజ్‌లో చేరిన కొత్తల్లోనే గ్రహించాడు వెంకట్. ఆలోచన రావడమేమిటి స్నేహితులు పదిమందినీ సంప్రదించాడు. కాలేజ్ పక్కనే ఉన్న గిఫ్ట్ షాప్ నుంచి ఏదైనా వాడికి పనికొచ్చేది కొనుక్కొస్తానని పదిమందీ ఒక్కొక్కళ్ళం వందరూపా యిలు వేసుకుందామని అన్నాడు. ఉమేష్ తప్ప అందరూ ఒప్పుకున్నారు. వెంటనే డబ్బు తీసి ఇచ్చారు కూడా.

ఉమేష్ మాత్రం విసుగ్గా చూస్తూ వాడి మొహానికి వందేసి రూపాయిలెందుకు పదేసి రూపాయిలేసుకుంటే చాలు అంటూ పదిరూపాయిలే ఇచ్చాడు. పైగా ఇంకోమాటన్నాడు. "ఆ రోజు హోటల్‌కి మనం వెళ్తున్నప్పుడు వాడిని కూడా రమ్మన్నావుగా నువ్వు? డబ్బు ఖర్చు అవుతుందనేగా రాలేదు వాడు? ఇలాంటి వాడికోసం నేనెందుకు వంద ఇవ్వాలి?"

"నువ్వు పొరపాటుగా ఆలోచిస్తున్నా ఉమేష్! డబ్బు ఖర్చు అవుతుందని కాదు ఆ రోజు వాడు రాకపోవడానికి కారణం వాళ్ళమ్మని హాస్పిటల్‌కి తీసికెళ్ళాల్సి ఉంది" అంటూ ఇంకా ఏదో చెప్తున్న వెంకట్‌ని మాట్లాడనివ్వలేదు ఉమేష్, కాకమ్మ కబుర్లు చెప్పకు అంటూ కసురుకున్నాడు.

అంతా తెలిసింది రవీంద్రకి. నాకోసం ఏమీ కొనద్దు. ఎవరి డబ్బులు వాళ్ళకి ఇచ్చే సెయ్యమని బతిమాలాడు వెంకట్‌ని. వినిపించుకుంటేనా అతను. అప్పుడన్నాడు రవీంద్ర చేయి జాపి నవ్వుతూ "ఉమేష్ ఇచ్చిన ఆ పదిరూపాయిల నోటు ఇయ్యి నాకు. అందులో కలవొద్దు."

తెల్లబోయి చూస్తూ రవీంద్ర చేతిలో పది నోటు పెట్టాడు వెంకట్.

విద్దూరంగా అనిపించింది శ్యామసుందరికి అసలు కథ తెలిశాక. అందుకే టక్కున అంది "మీ శత్రువు ఇచ్చిన నోటు అంత భద్రంగా దాచుకున్నారేమి"టని..

"అతను నన్ను శత్రువుగా భావిస్తే అది నా తప్పు కాదు. నేను అతన్ని ఒక స్నేహితుడిగానే అనుకుంటున్నాను. ఇష్టం లేకుండా అతను వందరూపాయిలు ఇచ్చి ఉంటే నా మనసు చాలా బాధపడేది. అలా కాకుండా మనస్ఫూర్తిగా పది రూపాయిలు చాలు అని తనకి ఎంత ఇవ్వాలనిపించిందో అంతే ఇచ్చాడుకదా. అందుకే అపురూపంగా దాచుకున్నాను. ఉమేష్‌కి చదువులో గొప్ప తెలివితేటలున్నాయి. ఆ విద్యని నేనెప్పుడూ గౌరవిస్తాను. ఇప్పుడెక్కడున్నాడో! ఎలా ఉన్నాడో! అయినా ఇప్పుడు ఇది వరకు ఉన్నట్టే ఉంటాడని ఎందుకూ అనుకోవడం. కొద్దోగొప్పో మనసులో మార్పు వచ్చే ఉంటుందిలే" అ విధంగా ఆలోచిస్తూ తన మనసు తేలిక పరుచుకున్నాడు రవీంద్ర.



-తమిరిశ జానకి
9441187182







రచయితలు, కళ్లు విప్పుకుని ప్రపంచాన్ని గమనిస్తారు. కలిగిన అనుభవాలను లోపల మధిస్తారు. మధనపడతారు. అందులో నుంచి, ఒక్కోసారి ఒక 'ప్లాట్' పుట్టుకు వస్తుంది. అది ఒక రచనగా కాగితం మీద పరుచుకుంటుంది. వారి వారి ఆలోచనా ధోరణిని బట్టి రచనలకు ప్రయోజనం ఉంటుంది. కొన్ని రచనలను చదివిన పుటలు చదివినట్టు కిటికీలోనుంచి బయటకు పడేస్తారట. కొన్నింటిని చదివిన తరువాత, 'కదూ' అనుకుని పక్కనబెట్టడం వరకే జరుగుతుంది. అక్కడక్కడ కొన్ని రచనలు మాత్రం, పాఠకులకు నిద్ర పట్టకుండా చేయగలవు. చేస్తాయి. వెంటాడి తరుముతాయి. ఉన్న అభిప్రాయాలను, నమ్మకాలను మరోసారి సరిజూసుకునేవరకు వదలవు. అవసరమయితే వాటిని మార్చుకునేలా చేస్తాయి. అన్ని రచనలకూ ప్రయోజనం ఉంటుంది. ఈ చివరి రకానికి గల ప్రయోజనం, మిగతా వాటికన్నా విలక్షణమయినది. చూపు అందరిదీనూ. లోచూపు మొదలుగావాలి. వీలుగావాలి. చర్చ సాగాలి. సాగుతుంది. రండి, చర్చలో మనమూ పాలు పంచుకుందాము! చూపు గురించి తేల్చుకుందాము!" అంటూ ప్రముఖ రచయిత **కె.బి. గోపాలం**, "నవల ముగించగానే మనసు ఓ అలజడికి లోనవుతుంది. రకరకాల ప్రశ్నలు... వాటికి దొరికిన కొన్ని సమాధానాలు... పాఠకుడు అంతర్ముఖీనుడై రచయిత చేసిన మేధోమథనంతో సమానంతరంగా ప్రయాణిస్తూ మరిన్ని సమాధానాల కోసం వెతుక్కుంటాడు. ఈ నవల రాయడంలో రచయిత ఆశించింది కూడా అదే. కాలంతో పాటు నిలిచిపోయే నవల రాసిన శ్రీ బి.ఎస్. రాములు గారిని అభినందిస్తున్నాను. ఇటీవలి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకోసం సాగిన సామాజిక ఉద్యమ తొలి దశను అక్షరబద్ధం చేసిన ఈ నవలని పాఠ్య పుస్తకంగా పెడితే విద్యార్థులకు మనోవికాసం, మేధోవికాసంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా తప్పకుండా కలుగుతుందని" కేంద్రసాహిత్య అకాడమీ గ్రహీత **సలీం**, "ఒక సమాజం గ్రూపు ఫోటో ఈ నవల. వాళ్లు జీవించే సమాజం ఒక్కటే కావచ్చు. నడిచే రోడ్లు ఒక్కటే కావచ్చు. ఎక్కిన రైలు ఒక్కటే కావచ్చు. క్లాసులు వేరు. సౌకర్యాలు వేరు. అవకాశాలు వేరు. అవసరాలు వేరు. ఆలోచనలు వేరు. ఒక్కొక్కరిది ఒక్కొక్క చూపు. ప్రతిచూపులో ఒక వైవిధ్యం. సమాజంలోని అన్ని చూపులను ఒకచోట కలిపిన 'చూపు' ఈ నవల" అని **పి.చంద్ యాదగిరి** ఈ నవలకు ముందుమాటలు రాశారు.

"ఈ నవలలో ఎన్నో పాత్రలు. కొన్ని సజీవ పాత్రలు. మరికొన్ని మాజీ ప్రధాని పీ.వీ. రాసిన 'లోపలి మనిషి' నవలలోలాగ సజీవ పాత్రలను కలగా పులగం చేసిన చిత్రణ. కొన్ని ఊహాత్మక పాత్రలు. కొన్ని ఆదర్శ పాత్రలు. వీటిక్కూడా మూలరూపాలు... లేకపోలేదు" అని రచయిత **బి.యస్. రాములు** అన్నారు. ఆలోచింపజేసి, చైతన్య పరచే ఈ **'చూపు'** నవలను ప్రతిరోజు నేటినిజం పాఠకులకోసం...

– సంపాదకులు.

# స్వేచ్ఛ

1

చల్లగాలి స్వేచ్ఛగా నవయవ్వనంలా వీస్తున్నది. వర్షంతో తలార స్నానం చేసిన పచ్చని చెట్లు శ్రద్ధగా పాఠం వింటున్నట్లుగా తలలూపుతున్నాయి. చుట్టూ ప్రహరీగోడ నిశ్శబ్దం కోసం పహారా కాస్తున్నట్లుగా గంభీరంగా నిటారుగా వుంది. గర్ల్స్ జూనియర్ కాలేజీ ప్రశాంతంగా కనబడుతోంది.

"నేను ప్రేమించే స్వేచ్ఛను వాడుకోలేదు. నేను ప్రేమించలేదు. ప్రేమలో పడలేదు. స్టూడెంట్ లైఫ్ అనేది ఆనందంగా గడిపే గోల్డెన్ లైఫ్. అది మళ్ళీ తిరిగిరాదు. స్నేహాలకే తప్ప ప్రేమలకు స్టూడెంట్ లైఫ్ సరైన వయస్సు కాదు. అప్పుడు సరైన అవగాహన ఉండదు. ఈనాటి తరం ప్రేమించే స్వేచ్ఛను కాస్త ముందే తెలుసుకుంటున్నరు. సమాజం, పరిసరాలు అలా తయారు చేస్తున్నయి. అందుకేనేమో వయసును మించిన పరిణతి పెరుగుతోందని కావచ్చు, ఇరవై ఒక యేళ్ళకు ఉన్న ఓటు హక్కును పద్దెనిమిదేళ్ళకు మార్చిన్రు. అయితే మీకింకా ప్రేమించే వయసు రాలేదు. జీవిత లక్ష్యాలను నిర్ణయించుకొని ముందుకు సాగాలె. ఆ తర్వాత పెళ్లిగురించి, ప్రేమ గురించి ఆలోచించాలి తప్ప ఇప్పుడు కాదు" అంది లెక్చరర్ మానస కాలేజీ విద్యార్థినులతో. అసలు ఆ చర్చ ఎలా మొదలైందంటే..

×××

15 ఆగస్టు పండుగ రాబోతోంది. దాని ప్రాధాన్యత గురించి ఆ సందర్భంగా కాలేజీలో జరిగే వ్యాసరచన ఉపన్యాసాల పోటీల్లో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల గురించి ఏం మాట్లాడాలో, ఏం తెలుసుకోవాలో చెపుతున్నట్లుగా వుంది లెక్చరర్ మానస.

"స్వేచ్ఛ అంటే ఏమిటి? స్వేచ్ఛ ఎలా వుంటుంది? ధనం ముఖ్యమా? బలం ముఖ్యమా? విద్య ముఖ్యమా? స్వేచ్ఛ ముఖ్యమా? అధికారం ముఖ్యమా? ఏదో ఒక అంశాన్ని ప్రధానం చేసి అయిదు నిమిషాలు మించకుండా మాట్లాడాలె. నాలుగు నిమిషాల తర్వాత బెల్ మోగుతుంది. తర్వాత నిమిషానికి ప్రసంగం ముగించాలె. అన్ని ప్రధానమే అని చెప్పకూడదు. వీటిలో ఏది ముఖ్యమో చెబుతూ మిగతా వాటిని కూడా చెప్పవచ్చు." లెక్చరర్ మానస క్లాసులో వివరిస్తోంది.

మానసకు పెళ్ళి కాలేదు. మానస డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ రామచంద్రయ్య గారాల కూతురు. ఇద్దరు పుత్ర రత్నాలు మనోజ్, మనోహర్‌ల తర్వాత కోరుకున్నట్టుగానే పుట్టిన గారాల పట్టి మానస. మానస హాయిగా, స్వేచ్ఛగా, స్నేహశీలిగా వుంటుంది. అందరూ ఆమె స్నేహాన్ని కోరుకుంటారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో పీజీ చేసిన మానసకు స్నేహం చేయడమంటే చాలా ఇష్టం. గర్ల్స్ జూనియర్ కాలేజిలో పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా పని చేస్తున్న మానస విద్యార్థినులతో కూడా స్నేహశీలిగా వుంటుంది.

నిజానికి మానసకు, విద్యార్థినులకు మధ్య రూపలావణ్యాల్లో పెద్దగా తేడా కనిపించదు. విద్యార్థినుల్లో విద్యార్థినిలాగానే కనబడుతుంది. చీర, కట్టు, బొట్టు, నడక చూసి ఆమె లెక్చరర్ అని గుర్తు పట్టాల్సిందే. విద్యార్థినులకు మానస అంటే అపారమైన చనువు, ప్రేమ. అందుకే ఇతర మేడమ్‌లను అడగలేనివన్నీ మానసని అడిగి తెలుసుకుంటారు. మానసను లెక్చరర్‌గా కన్నా తమకు ఒక గొప్ప స్నేహితురాలిగా భావిస్తుంటారు విద్యార్థినులు.

"మేడమ్! స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఒక్కటేనా? వేరువేరా?" అంది జ్యోతి.

"మంచి ప్రశ్న" అంటూ మానస అభినందించింది. తనకు తెలిసిన విషయాలు చెప్పే అవకాశం వచ్చినందుకు సంతోషించింది. ఉత్సాహంగా స్వేచ్ఛ గురించి, స్వాతంత్ర్యం గురించి, వాటి ప్రత్యేకతల గురించి వివరించింది.

"స్వేచ్ఛ మనిషికి సంబంధించినది. మనిషికి మనిషికి మధ్య సంబంధానికి సంబంధించినది. ప్రకృతికి మనిషికి మధ్య వుండే స్వేచ్ఛ ఒక రకమైనది. సమాజంలో వుండే స్వేచ్ఛ ఒక రకమైనది. సమాజంలో వుండే స్వేచ్ఛ ఆ దేశంలో వుండే స్వాతంత్ర్యాన్ని అనుసరించి వుంటది. అంటే స్వాతంత్ర్యం అనేది మనను మనం పరిపాలించుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వం, రాజ్యం. స్వ అంటే మన సొంత... తంత్రం అంటే యంత్రాంగం... అనగా మనను మనం స్వయంగా పరిపాలించుకునే యంత్రాంగం... పరిపాలనా విధానం... రాజ్యాంగం... జీవన విధానం... అందువల్ల స్వాతంత్ర్యం, స్వేచ్ఛ రెండూ పరస్పర సంబంధమైనవి. అయితే రెండూ ఒకటి కావు. సాధారణంగా స్వేచ్ఛ అనే పదాన్ని వ్యక్తికి, మనిషికి సంబంధించినదిగా వాడుతుంటరు. స్వాతంత్ర్యం అనే పదాన్ని సమాజం గురించి వాడుతుంటరు. ప్రజలకు స్వాతంత్ర్యం లేదు అంటే స్వేచ్ఛ లేదు అని అర్థం. సరిగ్గా చెప్పాలంటే తమను తాము పరిపాలించుకునే స్వాతంత్ర్యం, స్వేచ్ఛ లేదని అర్థం."

**'స్వేచ్ఛ అంటే ఏమిటి? స్వేచ్ఛ ఎలా వుంటుంది? ధనం ముఖ్యమా? బలం ముఖ్యమా? విద్య ముఖ్యమా? స్వేచ్ఛ ముఖ్యమా? అధికారం ముఖ్యమా?**

"మేడమ్! ఇప్పుడు ప్రజలకు తమను తాము పరిపాలించుకునే స్వాతంత్ర్యం, స్వేచ్ఛ వుందా?" అడిగింది దీపిక.

"ఉంది. వయోజన ఓటు హక్కు ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఎన్నికల్లో ఓటు వేసి తమ ప్రతినిధులను ఎన్నుకోవచ్చు. శాసనసభ్యులు ముఖ్యమంత్రిని ఎన్నుకుంటరు. పార్లమెంట్ సభ్యులు ప్రధానమంత్రిని ఎన్నుకుంటారు. ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎవరైనా ఎన్నికకావచ్చు. ప్రజలకు ప్రతినిధిగా ప్రజలకు సేవ చేయవచ్చు. ప్రజలు అందించిన అధికారం ప్రజలకు సేవ చేయడానికే. ప్రజలకు అనుకూలంగా వారి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు రక్షణ కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తరు. దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించడానికి ప్రణాళికలు వేస్తరు. అందరికీ ఉపాధి కల్పన, జీవన భద్రత, జీవించే హక్కును కల్పిస్తరు."

"మేడమ్! ఎన్నికల్లో ఎవరైనా గెలవచ్చు అని అంటున్నరు. డబ్బులేకుండా, ప్రచారం లేకుండా ఎలా గెలుస్తరు? ప్రచారానికి డబ్బు అవసరం. ఎన్నికల్లో గెలిచే వాళ్లు డబ్బు ఖర్చు పెడుతున్నరు. అందువల్ల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను డబ్బున్న వాళ్లు నిర్ణయించడం లేదా? డబ్బున్న వాళ్లు తమ ప్రయోజనాలకు అనుగుణంగా మరింత డబ్బు సంపాదించ దానికి దారులు వేసుకోవడం లేదా? అందువల్ల స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అనేవి నిజంగా అందరికీ సమానంగా ఎక్కడ అందుతు న్నయి? ప్రజలు తమకు జీతాలు పెరగాలని, తమకు ఉపాధి, ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తే వాళ్లను పోలీసులతో కొట్టిస్తున్నరు. గుర్రాలతో తొక్కిస్తున్నరు. వీళ్లు ప్రభుత్వంలోకి వచ్చాక ప్రజలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నరు. అలాంటి వాళ్లను ఏం చేయాలె? ఏం చేయలేకపోతే అది మనకు స్వాతంత్ర్యం ఎలా అవుతుంది? మనకు స్వేచ్ఛ ఎక్కడ వున్నట్టు?" అంది మేఘన.

"ఇవే విషయాలు ఇలా క్లాస్‌రూంలో కాకుండా కాంపిటీషన్‌లో మాట్లాడండి బాగుంటుంది. మీరు చెప్పదల్చుకున్న పాయింట్లను ముందుగా నోట్‌బుక్‌లో నోట్ చేసుకోండి. ఏది ముందు చెప్పాలో సీరియల్ ఆర్డర్‌గా రాసుకోండి. మీరనుకున్నది నిర్భయంగా చెప్పండి. ఇది మీకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుంది. స్టేజ్ ఫియర్ పోగొట్టుకోవాలె. స్టేజ్ ఎక్కగానే భయమనిపిస్తే పైకి చూస్తూ మాట్లాడండి. ఆడియన్స్ వైపుగానీ, వారి కళ్లల్లోకి గానీ చూడకుండా పై కప్పు కేసి చూస్తూ మధ్యమధ్యలో ఆడియన్స్‌ను చూసినట్టు చేయండి. స్టేజ్ ఫియర్ పోతుంది."

"మేడమ్! విద్య ద్వారా అన్నీ సాధించవచ్చని మీరు ఇంతకుముందు ఎన్నో సార్లు చెప్పిన్రు. కానీ డబ్బు లేకుండా పై చదువులు చదువుకోవడం ఎలా సాధ్యం? డబ్బు లేకుండా విద్య, ఉద్యోగం కూడా లభించడం లేదు. డబ్బు లేకుండా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కూడా లేకుండా పోయింది. డబ్బున్న వాళ్లకే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు. అందుకని అన్నిటినీ డబ్బే నిర్ణయిస్తున్నది కదా!" అడిగింది స్వాతి.






"ఇదే మాట మీరు మీ ఉపన్యాసాల్లో డెవలప్ చేసి బల్లగుద్ది వాదించండి. బాగుంటుంది. ముఖ్యంగా ఒక వ్యక్తి తన జీవిత కాలంలో తన భావాలకు అనుకూలంగా, లక్ష్యానికి అనుకూలంగా స్వేచ్ఛగా ఎంతకాలం జీవిస్తూ ఆచరిస్తారో అది నిజమైన స్వేచ్ఛ. ఆ అవకాశం లభించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని నా అభిప్రాయం. అయినా ఇంకా తెలుసుకోవాల్సిన అవసరం వుంది."

అంతలో రాజేశ్వరి లేచి ప్రశ్నించింది. రాజేశ్వరి ఆ కాలేజిలోనే చురుకైన విద్యార్థిని. స్టూడెంట్స్ ఆర్గనైజర్‌గా చొరవగా, స్నేహశీలిగా వుంటుంది. వయస్సు కన్నా అనుభవం ఎక్కువ. లెక్చరర్లతో పోటీ పడి మాట్లాడి వారిని తన వాదంతో గెలవాలని రాజేశ్వరి ఎప్పుడూ ఉత్సాహ పడుతుంది. రాజేశ్వరిని తోటి విద్యార్థినులు కాబోయే ఎమ్మెల్యే అని నిక్‌నేమ్‌తో పిలుచుకుంటారు. ఆ మాట ఎవరో వీపు చాటునుండి సన్నగా చెవులో ఇతరులతో అంటూనే వున్నారు. అదిగో ఉడ్‌బి ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రశ్న వేస్తోంది అంటూ జోక్ చేసుకుంటున్నారు. రాజేశ్వరి అదేమీ గమనించనట్టుగా మానసవైపు నవ్వుతూ అడిగింది. అడగడం కన్నా తాను చెప్పదల్చుకున్నది చెప్పడానికి ఇలాంటి సందర్భాలను వాడుకుంటుంది రాజేశ్వరి.

"మేడమ్! మా ఊరిలో అంతా ఒక్క కుటుంబందే పెత్తనం. తరతరాల నుంచి వాళ్లే సాగించుకుంటున్నరు. వాళ్లు చెప్పిన వాళ్లకే ఓటు వేయాలె. వాళ్లే సర్పంచ్‌లు, మండలాధ్యక్షులు. ఎమ్మెల్యే గంగారామ్‌గారు వచ్చినా వాళ్లింటికే పోతడు. వాళ్లు చెప్పిందే వింటడు. మొన్న ఇందిరమ్మ ఇళ్ల శాంక్షన్ అంతా వాళ్లు చెప్పిన వాళ్లకే కేటాయించిన్రు. వృద్ధాప్య పెన్షన్లు కూడా వున్నవాళ్లకే ఇప్పించిన్రు. నిజమైన పేదలకు అందనే లేదు. వాళ్లకు భూమి వున్నది. బలం వున్నది. కులం వున్నది. ఎవరు ఏమన్నా లెక్కలేదు. వాళ్ల చుట్టాలే ఎమ్ఆర్‌వోలు, ఎస్ఐలు, సీఐలు, ఆర్‌డీవోలు ఎందరో వున్నరు. జిల్లా జడ్జి కూడా వాళ్లకు చుట్టమే. ఏది చేసినా అంతా వాళ్లిష్ట ప్రకారమే. మా ఊళ్లో స్వేచ్ఛ, స్వాతంత్రం, అధికారం, కుల బలం, ధన బలం అన్నీ వాళ్లకే వున్నయి. రోడ్లు, చెరువుల కాంట్రాక్టులు కూడా వాళ్లకే. మా ఊళ్లో స్వాతంత్ర్యం స్వేచ్ఛ అంతా వాళ్లకే పరిమితమైంది. పోయినసారి వాళ్లకు వ్యతిరేకంగా సర్పంచ్‌గా పోటీ చేస్తే ఆయనను ఎలక్షన్లు అయినంక రకరకాలుగా కష్టపెట్టిండ్రు. ఏవో దొంగ కేసులు పెట్టి పోలీసులతో కొట్టించిన్రు. ఈ బాధలు పడలేక పైరవీ చేసుకొని మస్కట్, దుబాయ్‌కు పోయిండు..." అంది రాజేశ్వరి.

"దీన్నే నీ ఉపన్యాసంలో బలంగా చెప్పు. బాగుంటుంది."

"ఇందులో ఏది ప్రధానం అని చెప్పాలె మేడమ్? కులం ముఖ్యమని చెప్పాల్నా? ధనం ముఖ్యమని చెప్పాల్నా? బలం ముఖ్యమని చెప్పాల్నా? విద్య ముఖ్యమని చెప్పాల్నా? అధికారం ముఖ్యమని చెప్పాల్నా? అన్నీ వాళ్ల చేతుల్లోనే వున్నయి. అన్నిట్లల్లో వాళ్లదే పైచేయి. మా ఊళ్లో టీచర్లు ఆయన చెప్పినట్టు వినకపోతే ట్రాన్స్‌ఫర్ చేయిస్తరు. టీచర్లకు ట్రాన్స్‌ఫర్లు అనుకున్న చోటికి చేయిస్తానని పైరవీలు చేసి సంపాదిస్తరు. సబ్సిడీ ఎరువులు కూడా వాళ్లకే ఎక్కువ. కోఆపరేటివ్ బ్యాంకు లోన్లు కూడా వాళ్లే తీసుకుంటున్నరు. మందిపేర్ల మీద వాళ్లే లోన్లు తీసుకుంటరు. నేను ఏది ముఖ్యమని చెప్పాలె మేడమ్?" అడిగింది రాజేశ్వరి.

మానస ఆలోచనలో పడిపోయింది. నిజమే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా చాలాకాలం దాకా గ్రామాల్లో అన్ని అధికారాలు, గౌరవాలు, సమస్త వనరులు కొన్ని సామాజిక వర్గాల చేతుల్లోనే కేంద్రీకృతమై కొనసాగాయి. వాటిని ఆధారం చేసుకొని ఊరిమీద అన్ని రంగాల్లో పెత్తనం చేసే వాళ్లు. బతుకమ్మ పండగ, దసరా పండగ కూడా వాళ్ల పెత్తనం ప్రకారమే సాగించే వాళ్లు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ఇంకా కొనసాగుతుండటం విచిత్రంగా వుంది. ఏం జవాబు చెప్పాలో తోచలేదు. జవాబు చెప్పకపోతే అధ్యాపకులు చులకనై పోతారు. కనుక తెలుసుకునైనా జవాబు చెప్పాలి. తెలియని దాన్ని తెలిసినట్టు చెప్పడం మరింత ప్రమాదం అనుకుంది మానస. అందుకే మానస వాళ్ల డాడీ ప్రిన్సిపాల్ రామచంద్రయ్య లాగా నిరంతరం పుస్తకాలు చదువుతూనే వుంటుంది. మానసకు పుస్తకాల పురుగని క్లాస్‌మేట్స్, ఫ్రెండ్స్ ముఖ్యంగా రమ్య, జయ నిక్‌నేమ్‌తో పిలుస్తుంటారు. అయినా తనకు చాలా విషయాలు తెలియని విషయం చదివిన కొద్దీ తెలుస్తున్నాయి. ఏం చదవకముందు అన్ని విషయాలు తెలుసునని చిన్నప్పుడు రాజేశ్వరిలాగే ఎదుటి వారితో వాదనకు దిగేది మానస. తన స్టూడెంట్ లైఫ్ గుర్తుకు వచ్చి రాజేశ్వరిలో తన స్టూడెంట్ లైఫ్ ఛాయలు అద్దంలో ముఖం చూసుకున్నట్టు సంతోషపడిపోయింది. నవ్వుతూ తెలియదనిగానీ, తెలుసనిగానీ చెప్పకుండా రాజేశ్వరికి కర్తవ్యం ప్రబోధిస్తున్నట్టుగా చక్కగా తప్పించుకుంది మానస.

"రాజేశ్వరీ! నువ్వు బాగా చదువుకొని గ్రూప్ వన్ గానీ, ఐఏఎస్‌గానీ పాసై ఆర్‌డీవోగానో, కలెక్టర్‌గానో పని చేస్తూ ఇలాంటివన్నీ మార్చే కృషి చేయాలె. అప్పుడే గ్రామాల్లో నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందుబాటులోకి వస్తయి. బాగా చదువుకొని రాజకీయాల్లో దిగి నువ్వే ఎమ్మెల్యే కావచ్చు. మండలాధ్యక్షురాలివి కావచ్చు. సర్పంచ్‌వి కావచ్చు. మహిళలకు రిజర్వేషన్ కూడా ప్రవేశ పెడుతున్నరు. అలా స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం శాంతియుతంగా పోరాటం చేయాల్సిందే. మనం ఎంతమేరకు పోరాటం చేస్తమో అంతమేరకే మనం స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం బేరం చేసే సామర్థ్యం పెరుగుతుంది. స్వాతంత్ర్యం వచ్చింది నిజమే! స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం ఏర్పడింది నిజమే. అయితే దాన్ని అందుకోవడానికి, అనుభవించడానికి, జీవితంలో భాగం చేసుకోవడానికి నిరంతరం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం, సమానత్వం కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటం చేయాల్సిందే. అలా పోరాటం చేయకుండా వుండిపోతే మన నెత్తిమీద కాళ్లు పెట్టి తొక్కుతరు. అణచివేస్తరు. అందువల్ల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం నిరంతరం చైతన్యవంతంగా ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా నిలబడి పోరాడి సాధించుకోవాల్సిందే. అందుకు కలిసికట్టుగా ఉద్యమించా ల్సిందే. యూనియన్లు, సంఘాలు, సంస్థలు బలహీనమైన వ్యక్తులు సంఘటిత బలమైన శక్తిగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడతయి. అందుకే ఒంటరి పోరాటం కన్నా పదిమంది కలిసి చేసే పోరాటం విజయం సాధిస్తుంది."

"మేడమ్! డబ్బు, కండబలం రాజ్యమేలుతున్నది. గూండాలు, అవినీతిపరులు నాయకులవుతున్నరు. మరింత సంపాదిస్తున్నరు. మరింత అవినీతిని ప్రోత్సహిస్తున్నరు. దీన్ని అరికట్టడం ఎలా? ఇందుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తే పోలీసులను పెట్టి నిర్బంధాలు ప్రయోగిస్తున్నరు. ఇక స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, సమానత్వం, ఆత్మగౌరవం కోసం పోరాటం ఎలా చేస్తరు?"

"అందుకే విద్య ప్రాధాన్యత ఎంతో పెరుగుతున్నది. అత్యున్నత విద్య అందుకొని ఉన్నత ఉద్యోగాల్లో చేరి ఇలాంటి వాటిని కొంత అరికట్టవచ్చు. కనీసం తమ కుటుంబాలకు జీవన భద్రత చేకూర్చుకొని పిల్లలను చదివించుకోవచ్చు."

"మేడమ్! ఇంట్లో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎక్కడ వున్నయి? అన్నీ మమ్మీ, డాడీలే నిర్ణయిస్తరు. పెళ్లి కూడా వాళ్లే నిర్ణయిస్తరు. చదువు కూడా ఎక్కడిదాకా చదువుకోవాలో, ఏం చదువుకోవాలో కూడా వాళ్లే నిర్ణయిస్తరు. పిల్లలకు ఏది ఇష్టమో అనేది పట్టించుకోరు. ఇంకా చదువుకుంటానంటే మనతో కాదు. నువ్వెంత చదువుకుంటే అంతకన్నా ఎక్కువ చదువుకున్న పిల్లగాడ్ని వెతకడం మాతో కాదు. మనం అంత వున్న వాళ్లం కాదు. చదివిన కాడికి చాలు. అని చదువు ఆపేయిస్తరు. గర్ల్స్‌కు స్వేచ్ఛ ఎక్కడిది మేడమ్? బాయ్స్ అయితే తల్లిదండ్రుల మీదికి ఎదురు తిరుగుతరు. తల్లిదండ్రులు కూడా కొడుకులను ఇంకా చదివించాలనుకుంటరు. ఆడపిల్లలనేమో చదివిన కాడికి చాలంటరు. కొడుకులను ఇంగ్లీష్ మీడియంలో ప్రైవేటు స్కూల్లో వేసి ఆడపిల్లలను తెలుగు మీడియంలో గవర్నమెంట్ స్కూల్లో చదువుకోమంటున్నరు... సమానత్వం ఎక్కడుంది మేడమ్...?" అంది మేఘన.

ఆ ప్రశ్నతో మానసకు తన జీవితం కూడా అలాంటిదే కదా! అని అనుకుంటూ వాపోయింది. క్షణం పాటు బాధపడింది. తాను మెడిసిన్ చదవలేకపోవడానికి లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు మళ్లీ ఫీజు కట్టలేకపోవడమే ప్రధాన కారణం కదా! అదే మనోజ్ అన్నయ్య అయితే చదివించి వుండే వాడు కాదా? అనుకుంది. తన భావాలనుండి తేరుకొని అంది మానస.

"నిజమే. మన ఇళ్లల్లో స్త్రీలకు, పురుషులకు మధ్య సమానత్వం లేదు. ఆడపిల్లలకు కుటుంబంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లేవు. అమ్మా, నాన్నలు, అన్నలు, తమ్ముళ్లు అన్నీ కంట్రోల్ చేస్తరు. వాళ్లిష్ట ప్రకారమే వాళ్లకు నచ్చిన మేరకే స్వేచ్ఛను, సమానత్వాన్ని గౌరవిస్తరు. అయితే సమానత్వం కోసం, స్వేచ్ఛ కోసం పోరాడాల్సిందే. తల్లిదండ్రుల మీద అలిగి అన్నం తినకుండా అయినా సాధించుకోవాల్సిందే..." ఆ మాటతో క్లాస్ రూం అంతా నవ్వులతో విరబూసింది. మానస కూడా వాళ్లతో పాటు నవ్వులో పాలు పంచుకుంది. మళ్లీ తనే అంది.

"అయితే ఎంత పోరాటం చేసినా అన్నీ సాధ్యం కావు. మా నాన్న ప్రిన్సిపాల్ అయి వుండి కూడా నన్ను లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు సెకండ్ టైమ్ పంపమంటే పంపలేదు. ఎంత అలిగినా ఫలితం లేకపోయింది. నేను డాక్టర్‌ను కాలేకపోయినా..." అంటూ అనేక ఉదాహరణలు చెప్పుకొచ్చింది.

"మేడమ్! మీరు డాక్టర్‌గా కన్నా లెక్చరర్‌గానే బాగుంటరు. మీలాంటి వాళ్లంతా డాక్టర్లయితే మీవంటి మంచి లెక్చరర్‌లు మాకు ఎక్కడ దొరుకుతరు? ఇన్ని విషయాలు మాకు ఎవరు చెపుతరు? లెక్చరర్‌లు జీవితాలను, జీవిత లక్ష్యాలను నిర్దేశిస్తరు. ఎదగడానికి స్ఫూర్తి దాతలవుతరు. డాక్టర్లు రోగాలు వచ్చినప్పుడే పనికి వస్తరు. లెక్చరర్‌లు, టీచర్లు చెప్పేవి జీవితమంతా ఉపయోగపడతయి. అందుకని మేడమ్... నేను మీలాగా లెక్చరర్‌ని కాలేకపోయినా స్కూల్ టీచర్ కావాలనుకుంటున్న..." ఉత్సాహంగా అంది మేఘన.

**"సమయం వచ్చినప్పుడు ప్రత్యేకంగా ప్రేమ గురించి, క్యాంపస్‌లో ప్రేమల గురించి ఒక క్లాస్ తీసుకుంట. క్యాంపస్‌లోని ప్రేమలు ఏమయి నయో ప్రేమించినవాళ్ళు ఏమయిన్రో ఎన్ని ప్రేమలు పెళ్లిదాక వచ్చినయో, చాలాప్రేమలు పెళ్లిదాకా ఎందుకు రాలేదో అప్పుడు చెప్త"**

"మేఘనా! లెక్చరర్ కూడా కావచ్చు... మా నాన్న స్కూల్ టీచర్‌గా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా పరీక్షలు రాసి ప్రమోషన్లు పొంది ప్రిన్సిపాల్ కాలేదా? పేదరికం విధించే పరిమితులను అధిగమించడానికి జీవితమంతా పోరాటం చేయాల్సిందే. అందుకు దీర్ఘకాలిక లక్ష్యాలను పట్టుదలతో కలిగి వుండాలె. ఓడిపోయినా, పడిపోయినా బాధపడకూడదు. మళ్లీ మళ్లీ లేస్తూనే వుండాలె. పడిపోయిన కెరటం మళ్లీ లేస్తుంది. స్వాతంత్ర్యం కోసం, స్వేచ్ఛ కోసం మన నాయకులు పడిపోయినా, ఓడిపోయినా మళ్లీ మళ్లీ పోరాటాలు చేస్తూనే వచ్చిన్రు. స్వాతంత్ర్యం సాధించిన్రు. ఒకటి, రెండుసార్లకే ఓడిపోయా మని ఆగిపోతే జీవితమే ఆగిపోతుంది... ఈ పంద్రాగస్టు సందర్భంగా మీరందరూ ఎల్లుండి జరిగే వ్యాస రచన పోటీల్లో, ఉపన్యాస పోటీల్లో పాల్గొనండి..." అంటూ మానస అందర్నీ ఉత్సాహ పరిచింది. వ్యాసరచనలో, ఉపన్యాసాల్లో ఏమేమి అంశాలు ప్రధాన అంశాలో సూచనలిస్తూ కొన్ని పుస్తకాలను కూడా దొరికితే చదవమని సూచించింది మానస.

విద్యార్థినులు ఉత్సాహంగా తమ పేర్లు రాసుకోమని చేతులెత్తారు.

మానసకి క్లాస్‌లో సగానికి పైగా విద్యార్థినులు చేతులెత్తడం చాలా సంతోషం కలిగించింది.

అందరి పేర్లు ఓపిగ్గా రాసుకుంది. పేర్లు రాసుకునే క్రమంలో క్లాస్‌రూమ్ వాతావరణం పోయి ముచ్చట్లు, గుసగుసల వాతావరణం వచ్చేసింది.

అంతలో అకస్మాత్తుగా రాజేశ్వరి లేచి నవ్వుతూ మానసను ప్రశ్నించింది.

"మేడమ్! మీరు స్టూడెంట్ లైఫ్‌లో ఎవరినైనా ప్రేమించిన్రా?"

ఆ మాటతో క్లాస్‌రూమ్ ఘొల్లున నవ్వబోయి అకస్మాత్తుగా మూతులు మూసుకొని నిశ్శబ్దమైపోయారు. మానస మొహంలో క్షణం పాటు ఊహించని ప్రశ్నకు గగుర్పాటు. అంతలోనే తేరుకొని హాయిగా నవ్వుతూ క్లాస్ పీకింది మానస.

"రాజేశ్వరీ! పెద్దవాళ్ళను ఎంత స్నేహంగా వున్నా కొన్ని ప్రశ్నలు అడగకూడదు. అయినా మీకిప్పుడు ప్రేమించే వయస్సు రాలేదు. ఆ ప్రశ్న ఇప్పుడు అనవసరం. మీరు టీనేజిలో ప్రేమించుకోవడం మంచిది కాదు. కనీసం పీజీ చేసేటప్పుడు ఒక స్థాయి అవగాహన పెరుగుతుంది. జీవితం కాస్త అర్థమవుతుంది. అప్పుడు ప్రేమించుకుంటే తప్పులేదు. అంతేగాని ఇప్పుడు సినిమాలను చూసి ప్రేమ, దోమ అని కలలు కనకండి. ఎవరైనా ప్రేమించానని అన్నా నమ్మకండి. ఐసై పోకండి.!" అంటూ హెచ్చరించింది.

"మేడమ్! మీరు ఓయూ క్యాంపస్‌లో చదువుకుంటున్నప్పుడైనా మిమ్మల్ని ఎవరైనా ప్రేమించిన్రా! మీరే ఎవరినైనా ప్రేమించిన్రా? చెప్పండి మేడమ్!" వెనక్కి తగ్గకుండా మళ్ళీ అడిగింది రాజేశ్వరి.

మేడమ్ జవాబు చెప్పాల్సిందేనన్నట్టు క్లాసంతా నవ్వులు, చప్పట్లు. మానసకి ఏం చెప్పాలో, ఏం చెప్పకూడదో కాసేపు తోచలేదు. ఏం చెప్పినా మళ్ళీ మరో ప్రశ్న ఎదురవుతుందని సంకోచించింది. స్టూడెంట్స్‌తో మరీ ఇంత స్నేహం, చొరవ పనికి రాదేమోనని అనుకుంది మానస. రాజేశ్వరి వేసిన ప్రశ్నలో పొరపాటు ఏముంది? తానే ఎక్కువ ఫీలైంది.

ఉస్మానియా యూనివర్శిటీలో ఎంతమంది స్నేహం చేయలేదు. ఎంతమంది ప్రేమించుకోలేదు. ఆ ప్రేమ హద్దులు దాటలేదు. స్నేహంగా, ఆత్మీయంగా పరస్పర ఆకర్షణలో స్నేహానికి అత్యున్నత రూపంగా ప్రేమను వ్యక్తం చేసుకున్నారు. యూనివర్శిటీలో చాలామంది ప్రేమించే వయసు వచ్చేసిందని అనుకున్నారు. తాను జయ, రమ్య ప్రేమగురించి, ఇతరుల ప్రేమ గురించి ఎన్నో గుసగుసలు, పరిహాసాలు ఆడుకున్నారు. అదేమాట చెప్పాలనుకుంది మానస.

నేను సబ్జెక్టివ్‌గా రియాక్ట్ అవుతున్నానేమో? లెక్చరర్‌గా ప్రతి విషయాన్ని జనరలైజ్‌గా ఆలోచించాలి తప్ప సబ్జెక్టివ్‌గా ఫీల్ కాకూడదు. ఇది జీవితంలో ఎప్పుడూ ఏ విషయంలోనూ మర్చిపోకూడని గుణపాఠం అనుకుంది మానస.

"సమయం వచ్చినప్పుడు ప్రత్యేకంగా ప్రేమ గురించి, క్యాంపస్‌లో ప్రేమల గురించి ఒక క్లాస్ తీసుకుంట. క్యాంపస్‌లోని ప్రేమలు ఏమయి నయో ప్రేమించినవాళ్ళు ఏమయిన్రో ఎన్ని ప్రేమలు పెళ్లిదాక వచ్చినయో, చాలాప్రేమలు పెళ్లిదాకా ఎందుకు రాలేదో అప్పుడు చెప్త. అప్పుడే నేను ప్రేమించిన్నో లేదో, నన్ను ప్రేమించిన్రో లేదో చెపుతా. ఒకేనా! ఈ వయసులో ఆ ఆలోచన సరైంది కాదు. ప్రేమ గీమ అనేది వదిలేసి పంద్రాగస్టుకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలకు, ఆటల పోటీలకు ప్రిపేర్ కండి." అని నవ్వుతూనే లెక్చరర్‌గా తన హోదాను ప్రదర్శించింది మానస. ఆ తర్వాత ఆలోచనలో పడింది.

క్లాస్ అయిపోయాక స్టాఫ్ రూంలోకి వెళ్ళి ఆలోచిస్తూ కూర్చుంది మానస. కళ్ళు మూసుకొని ఏదేదో ఆలోచిస్తోంది.

కొలీగ్ సులోచన 'ఏంది మానసా! మూడీగా వున్నావేంది? క్లాస్‌లో ఏమైనా గొడవ జరిగిందా?' అంటూ పలకరించింది.

మానస ఏమీ మాట్లాడలేదు. అలా పలకరింపుగా నవ్వు విసిరి తిరిగి కళ్ళు మూసుకుంది.

'మంత్లీ పీరియడ్సా" ఏదో తెలిసినట్టుగా సులోచన అడిగింది.

అదేమీ కాదని నవ్విం ది మానస.

క్లాస్‌లో జరిగిన విషయం సులోచన మేడమ్‌కు, ప్రిన్సిపాల్‌కు చెప్పాలా? వద్దా? అని ఆలోచిస్తోంది మానస.

చెప్తే ఏం గొడవ అవుతుందో?

రాజేశ్వరిలో ప్రశ్న వేసినప్పుడు ఉన్న ఉత్సాహం తర్వాత లేదు. ప్రశ్న వేసినందుకు పశ్చాత్తాప పడుతోంది. సుష్మను డిగ్రీ ఫైనల్‌లో ఉన్న రాజేష్ ప్రేమిస్తున్నాడని వెంటపడుతున్నాడు. సుష్మ కూడా ఆ మాటలకు బోల్తాపడేటట్లు కనపడుతోంది. అందుకని ఇది ప్రేమించే వయస్సు కాదు అని మేడమ్‌తో చెప్పించాలని ప్రశ్న వేసింది.

అంతలో రాజేశ్వరి, సుష్మతో సహా అయిదారుగురు స్టూడెంట్స్ మేడమ్ అంటూ స్టాఫ్ రూంలోకి రావచ్చా అన్నట్లు గడపవద్ద నిలబడ్డారు. మానస అటుకేసి చూసింది. వారు తనకోసమే వచ్చారని లేచి వారి దగ్గరకు వచ్చింది. విద్యార్థినులు స్టాఫ్ రూం వెలుపలికి వెనక్కి జరిగారు. మానస స్టాఫ్‌రూం గడప దాటి ఏంటి అన్నట్టు చూసింది.

సుష్మను డిగ్రీ ఫైనల్ చదువుతున్న రాజేష్ ప్రేమించానని వెంటపడటం చూసింది. సుష్మకూడా ఆ బుట్టలో పడుతున్నది అని గమనించింది రాజేశ్వరి. సుష్మకు మేడమ్ చేత పరోక్షంగా జవాబు చెప్పించాలని తానీ ప్రశ్న వేసింది. జవాబు మేడమ్ కరెక్టుగానే చెప్పింది. సుష్మకు అది సరిగ్గా తాకింది. సుష్మ గురించి ఆ ప్రశ్న వేశానని అంతమంది ముందు రాజేశ్వరి చెప్పలేకపోయింది.

"సారీ మేడమ్" అంటూ రాజేశ్వరి పశ్చాత్తాపంతో తలవంచుకుంది.

"క్షమించండి మేడమ్" అంటూ సుష్మ మిగతా స్టూడెంట్స్ రాజేశ్వరి తరఫున క్షమాపణలు చెప్పారు.

మానస అదేమీ లేదన్నట్టు, తాను మనసులో ఏమీ కోపం పెట్టుకోలే దన్నట్టు నవ్వింది. ఓ.కే. అంటూ వాళ్ళను పలకరించి రాజేశ్వరి భుజంపై చేయి వేసి క్లాస్‌కు వెళ్ళండి అని పంపించేసింది మానస.

వాళ్ళు ఆ మాట వదిలేసినా మానసకు వాళ్ళు వేసిన ప్రశ్న తానే వేసుకొని తనను తాను ప్రశ్నించుకుంటోంది. తన జీవితాన్ని నెమరు వేసుకుంటోంది. తాను ఎందుకు ప్రేమించలేకపోయిందీ... ప్రేమను ఎందుకు వ్యక్తం చేయలేకపోయిందో... ఇప్పటి పిల్లలకు ఎంత స్వేచ్ఛో... నన్ను కూడా అడిగేంత స్వేచ్ఛ...! ఆలోచిస్తూ మరో పీరియడ్ కోసం మరో క్లాసులోకి బయలుదేరింది మానస.

చెట్లన్నీ ఊగుతున్నాయి.. వేడి తగ్గి వాతావరణంలో చల్లని గాలి..



# సంక్షేమం, సమగ్రాభివృద్ధి చిరునామాగా తెలంగాణ

**(02 జూన్ 'తెలంగాణ రాష్ట్ర అవతరణ దినం' సందర్భంగా)**

తెలంగాణ ప్రాంతం శాతవాహన, కాకతీయ, చాలుక్య, ముఘల్, కుతుబ్ షాహీ, అసఫ్ జాహీల రాజవంశాలు పాలించాయని చరిత్ర తెలుపుతున్నది. 250 బిసిఈ – 200 సిఈ కాలంలో శాతవాహనులు కృష్ణ గోదావరి నదుల మధ్య ఉన్న ఈ ప్రాంతాన్ని ఏలడం జరిగింది. 950 సిఈ – 1323 సిఈ వరకు కాకతీయ రాజుల ఏలుబడిలో ఈ ప్రాంతం ఉండేది. 1323లో అల్లావుద్దీన్ ఖిల్జీ సైన్యం కాకతీయుల ప్రధాన కేంద్రమైన వరంగల్ కోటపై దాడి చేసి, కాకతీయులను ఓడించి, 1687 వరకు ఢిల్లీ సుల్తాన్‌ల ఏలుబడి జరిపారు. 1712లో ఖుమారుద్దీన్ ఖాన్ దక్కన్ వైస్‌రాయ్‌గా నియమింపబడి, 'నిజామ్-ఉల్-ముల్క్' టైటిల్‌తో ముబారిజ్ ఖాన్‌ను ఓడించి దక్కన్ సభను ఏలడం ప్రారంభించారు. 1724 – 1948 వరకు అసఫ్ జాహీ రాజవంశం నాయకత్వంలో పాలన జరిగింది.

## తెలంగాణ విమోచనం:

1769లో అసఫ్ జాహీ నిజామ్ వంశస్థులు హైదరాబాద్ కేంద్రంగా ఈ ప్రాంతాన్ని ఏలడం ప్రారంభించారు. 1799లో బ్రిటీష్ ప్రభుత్వంతో కలిసి పని చేయడంతో హైదరాబాద్ స్టేట్ విదేశాంగ, రక్షణ రంగాల్లో నిజామ్ అసఫ్ జాహీ-4 పట్టును కోల్పోయి, బ్రిటీష్ ఇండియాలో ప్రిన్సిలీ స్టేట్‌గా మారింది. 1947లో భారత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ చొరవ తీసుకొని చివరి నిజామ్ ఒస్మాన్ అలీ ఖాన్‌తో మాట్లాడి ఇండియన్ యూనియన్‌లో చేరమని కోరగా పలు మార్లు తిరస్కరించారు. 17 సెప్టెంబర్ 1948న ఇండియన్ ఆర్మీ దాడితో ఒస్మాన్ అలీ లొంగిపోయి, నిజామ్ పాలన అంతమై హైదరాబాద్ రాష్ట్రం భారత్‌లో భాగమై, ఆ రోజు నుంచి ప్రతి ఏటా 'తెలంగాణ విమోచన లేదా విముక్తి దినం'గా పాటించుట జరుగుతున్నది.

## ఉమ్మడి రాష్ట్రంలో భంగపడ్డ తెలంగాణ:

1953లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్ విభజన జరుగగా 01 నవంబర్ 1956న తెలుగు ప్రాంతాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు కలిసిపోయి ఆంధ్రప్రదేశ్‌గా ఆవిర్భవించడం జరిగింది. నాటి నుంచి ప్రారంభమైన ఆంధ్ర పాలకుల వివక్షాయుత నిర్ణయాలతో తెలంగాణ ప్రాంత అభివృద్ధి మందగించడమే కాకుండా నిధులు, నియామకాలు, నీళ్లు ఆంధ్ర ప్రాంతానికి వరదలా పారడంతో తెలంగాణ నేలలన్నీ బీడు భూములుగా, పేదలు నిరుపేదలుగా రూపాంతరం చెందడం జరిగింది. ఈ నేపథ్యంతో గత ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం గళమెత్తిన, ఆంధ్ర పాలకులు అలక్ష్యం చేస్తూ అణిచి వేయడం జరుగుతూనే ఉండేది. మలి దశ ఉద్యమ వేడి తీవ్రత ఢిల్లీకి తాకడం, నాటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సమ్మతించడం వెంట వెంటనే జరిగి పోయాయి.

## రాష్ట్ర ఆవిర్భావం:

పార్లమెంట్ ఉభయ సభల్లో 'ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం-2014' ద్వారా 02 జూన్ 2014న అధికారికంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. నాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 01 జూలై 2013న తీసుకున్న తీర్మానం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించి, ఫిబ్రవరి 2014లో పార్లమెంట్‌లో రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రవేశ పెట్టడం జరిగింది. పలు దశాబ్దాల తెలంగాణ పౌర సమాజ పోరులో వందల, వేల ప్రాణాలు గాల్లో కలిశాయి. తెలంగాణ ప్రజలు నీళ్ళు, నిధులు, నియామకాల్లో వివక్షను వ్యతిరేకిస్తూ తీవ్ర పోరాట పటిమ చూపుతూ, ప్రజా సంఘాలు, తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమాల కారణంగా, నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అంగీకరించి 10 జిల్లాలతో కూడిన నూతన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఏప్రిల్ 2014లో జరిగిన ఎన్నికల్లో 63 (119 సీట్లలో) సీట్లు గెలిచిన టిఆర్‌యస్ కె. చంద్రశేఖర్ రావు ప్రథమ ముఖ్యమంత్రిగా తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, 2019లో కూడా తిరిగి ఎన్నికై తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిడిపించే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర వృక్షంగా జమ్మి చెట్టు, రాష్ట్ర పుష్పంగా తంగేడ పువ్వు, రాష్ట్ర జంతువుగా జింక, రాష్ట్ర పక్షిగా పాలపిట్టలను మన సంస్కృతిలా భాగంగా గుర్తించడం జరిగింది.

## సహజ వనరుల కేంద్రం తెలంగాణ:

త్రిలింగ దేశం పునాదిగా ఏర్పడిన తెలంగాణ ప్రాంతానికి మూడు శివ క్షేత్రాలు కాళేశ్వరరం, శ్రీశైలం, ద్రాక్షారామం హద్దులుగా ఉండేవి. దక్షిణ-మధ్య భారతదేశంలో ఉత్తరాన మహారాష్ట్ర, ఈశాన్యాన ఒడిసా, ఛత్తీస్‌ఘడ్లు, దక్షిణ మరియు ఆగ్నేయాన ఆంధ్రప్రదేశ్, పడమర దిక్కున కర్నాటకలు పొరుగు రాష్ట్రాలుగా తెలంగాణ నూతన రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా ఏర్పడింది. సముద్ర మట్టానికి ఎత్తైన దక్కన్ పీఠ భూమిగా విస్తరించిన తెలంగాణ రాష్ట్రం గుండా గోదావరి, కృష్ణ అనబడే ముఖ్య జీవ నదులు ప్రవహిసున్నాయి. తెలంగాణ భూభాగం ఎత్తున ఉన్నందున సహజ నీటి ప్రవాహంతో జలాలు వ్యవసాయానికి అందుబాటులో ఉండేవి కావు. దీనిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వర ఎత్తిపోతల పథకం లాంటి కొన్ని జల పథకాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కోటి ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు తాగు నీరు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆంధ్ర పాలకుల కాలంలో నెర్రెలు బారిన బీళ్లు నేడు జల ప్రవాహాలతో పచ్చటి తివాచీలు పరిచినట్లు, అత్యధిక ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తూ, 'రైస్ బౌల్ ఆఫ్ సౌత్ ఇండియా'గా రూపాంతరం చెందడం తెలంగాణ ప్రజలకు గర్వకారణంగా ఉన్నది. ఉత్తర దక్షిణ భారతానికి వారధిగా తెలంగాణలో విభిన్న సంస్కృతులు గల ప్రజలు సుఖశాంతులతో నిత్య నూతనంగా శోభిల్లుచున్నది. తెలుగు ప్రధాన భాషగా మాట్లాడే తెలంగాణలో హిందీ, ఉర్దూ, కన్నడ మరియు మరాఠీ భాషలు మాట్లాడే ప్రజలు కూడా ఉన్నారు. తెలంగాణలో 40 శాతం పట్టణ జనాభా ఉండగా, గ్రామీణ తెలంగాణ వ్యవసాయ ఆధారిత జీవనోపాధితో ప్రగతి పథంలో పరుగిడుతోంది.

## సుస్థిరాభివృద్ధి దిశగా తెలంగాణ:

హైదరాబాద్ మహానగరం దేశంలోనే ముఖ్యమైన నగరాల్లో ఒకటిగా 'దక్షిణ భారత కాపిటల్'గానే కాకుండా 20 ప్రపంచ మహానగరాల జాబితాలో 2వ స్థానంలో చోటు దక్కించుకొని పేరుగాంచింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు విడిదీయరాని అనుబంధాన్ని పెనవేసుకొని శాంతి భద్రతలు కలిగిన భాగ్యనగరంగా వర్ధిల్లుతున్నది. 3.98 కోట్ల జనాభా కలిగిన తెలంగాణలో హిందువులు అధిక శాతం ఉండగా, ప్రధాన మైనారిటీ జాబితాల ముస్లిమ్, సిక్కులు, క్రిస్టియన్లు కూడా ఉన్నారు. ఐటి, ఫార్మారంగాలకు పుట్టినిల్లుగా, 'వ్యాక్సిన్ కాపిటల్ ఆఫ్ ఇండియా'గా, పారిశ్రామిక ప్రగతిలో అగ్రభాగాన తెలంగాణకే హైదరాబాదు గుండెకాయగా విస్తరిస్తున్నది. బతుకమ్మలో పేర్చిన సప్తవర్ణ పూలవలె తెలంగాణలో విభిన్న కులమతాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసిపోయి శాంతియుత సహజీవనం చేయడం సంతోషదాయకం. పంట రుణాల మాఫీ, సాగు నీటి ప్రాజెక్టులు, నిరంతర విద్యుత్ సరఫరా, రైతు బంధు, భూ రికార్డుల ప్రక్షాళన, ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు, వృద్ధాప్య/వితంతు/కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ లాంటి ఆర్థిక చేయూతలను ఇచ్చే అనేక విలక్షణ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదరికాన్ని జయించే మహాయజ్ఞంలో తెలంగాణ ముందున్నది.

## సంక్షేమంతో పాటు సమగ్రాభివృద్ధి:

సంక్షేమ పథకాల అమలు మాత్రమే అభివృద్ధి కాదని, వీటితో ఒక రోజు ఆకలి తీరుతుందని గమనించాలి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధి దిశగా నడిస్తే ప్రజలు ప్రతి రోజు సుఖసంతోషాలతో జీవించగలుగుతారనే విషయాలను పాలకులు గుర్తుంచుకోవాలి. ఓటు బ్యాంకు రాజకీయాలకు ఏ పార్టీలు, ప్రభుత్వాలు మినహాయింపు కాదు. నేడు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల మధ్య సమతుల్యత రావలసి ఉంది. తాత్కాలిక ప్రయోజనాలకు ప్రజలను అలవాటు చేయకుండా, దీర్ఘ కాలిక ప్రయోజనాలకు ప్రభుత్వాలు పట్టం కట్టాలి. గత 8 సంవత్సరాలుగా సాధించిన ప్రగతిని మననం చేసుకుంటూ, అసలైన సుస్థిరాభివృద్ధి పథకాలకు పునాదులు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని 'ఓనర్స్ ప్రైడ్ అండ్ నైబర్స్ ఎన్వీ'గా ఇతర రాష్ట్రాలకు ఈర్ష్యను కలిగించేలా, వడివడిగా ముందడుగు వేయాలని కోరుకుందాం.



– డా।। బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

---

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న

## 'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు



అడ్మిన్: రమాదేవి కులకర్ణి



నిర్వహణ: శ్రీమతి సత్య నీలిమ వలిపే
ఈ సమూహంలో చేరదలచినవారు 8985613123కి మెసేజ్ చేయవచ్చు.

(ప్రథమ)

### నమ్ముకున్న కళ

ఎవరు నాకు సహాయం చేస్తారు
ఏ వేదికపై నన్ను నిలబెడుతారు
ఎన్ని రోజులు ఎదురు చూసానో
ఎన్ని అవమానాలు భరించానో
ఆశలు చంపుకోక
జనం నాడికి నా జానపదం
తోడవ్వాలనే కోరిక
పంతం నెగ్గించుకోవాలనే కసి
అణువణువు ఆవరించింది
ఒక్కసారి నన్ను నేను చూసుకున్నాను
నేను చేసిన ప్రయత్నం ఏమిటీ
చేయాల్సిన కర్తవ్యం ఏమిటీ
పోగొట్టుకున్న అవకాశం ఎక్కడ
పొందాల్సిన గౌరవం ఎక్కడ
గుండె నిబ్బరం చేసుకొన్నా
అడుగు ముందుకువేసిన
అయినా తప్పని తిప్పలు అనుభవించినా
అవమానాలను ఆనందంగా భరించా
ముళ్ళ బాటను
పూల బాటగా మార్చుకోవడానికి
దశాబ్ద కాలం దాటినా
నమ్ముకున్న
నా పాట నన్ను
వేదికలెక్కించింది
నన్ను తక్కువ చేసిన మాట్లాడిన వాళ్లంతా
తప్పుడు గాళ్ళ జాబితాలో చేరినారు
వమ్ముచేసిన వాళ్లంతా
రొమ్ము గుద్దుకొని రోదిస్తున్నారు
నన్ను చూసి వెకిలిగా నవ్వినోళ్లు
ఊరు దాటకుండా అక్కడే ఉన్నారు
నవ్విన నాప చేను పండుద్ది అన్నట్లు
ఊరు వాడ పల్లె పట్నం దాటిన
నా పాటల ఊట
సకల కళల సిరిగా
ఎదుగుచూ ఒదుగుచూ
అందరి ఎదలో పదిలంగా నిలిచింది
స్వయంకృషికి ఫలితమిచ్చి
సగర్వంగా నిలిపింది



-సౌరం ప్రవీణ్ కుమార్
9866198112

(ద్వితీయ)

### చాయ్ అమ్మే వ్యక్తి ప్రధానమంత్రి అయ్యాడు

కృషిఉంటే మనుషులు ఋషులౌతారు
మహా పురుషు లౌతారు
సాధనతో ఏదైనా సాధించ గలుగుతారు
కష్టాలెన్నున్నా తట్టుకోగలుగుతారు.

సూర్య చంద్రులకు అలసటలేదు
నీ గుండెకు విశ్రాంతిలేదు
నీవెందుకు బద్ధకాన్ని వీడడంలేదు
సోమరితనాన్ని పాతరేయడంలేదు.

ఎవరోవస్తారని ఎందుకెదురుచూస్తావ్
ఏదోఇస్తారని మరెందుకుకాశపడతావ్
పత్రిక పంచేవ్యక్తి దేశాధ్యక్షుడయ్యాడు
చాయ్ అమ్మేవ్యక్తి దేశ ప్రధానమంత్రయ్యాడు
వీరు ఎదిగింది స్వయంకృషితో కాదా.

సమయాన్ని ఒడిసి పట్టాలి
కాలానికి ఎదురెల్లాలి
తనపై తనకు నమ్మకముండాలి
ధైర్యంతో ముందుకెల్లాలి.

భూమినిచీల్చే విత్తే ఆదర్శనీగా
శ్రమే నీ ఆయుధంగా
పట్టుదలే పెట్టుబడిగా
విశ్వాసం నింపుకొని అడుగెయ్
విజయం నీ సొంతమవుతుంది.



-మండికారి బాలాజీ

---

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 541వ రోజు 'జ్ఞాపకాలు' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'జ్ఞాపకాలు' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

### ఆ సుమాలు ..

మనసు మాసి పోలేదు
మరుపెందుకో రాలేదు
జ్ఞాపకాలు ఇంకా రాలి పోలేదు
ఆ సుమాలు
నిత్యవసంతంలా పరిమళిస్తున్నాయి
వసివాడని విరివనం
నిత్యనూతనం నవయవ్వనం
మనసులోని జ్ఞాపకాల దొంతరలు
నేడెందుకో క్రియాత్మకం
ఆశల ఊసుల అడుగుజాడలు
మాసిపోలేందుకో
బుడిబుడి అడుగులు
తొలినేస్తాల మధుర జ్ఞాపకాలు
ఆనాటి ఆట పాట
మనసులో జ్ఞాపకంగా నేటికీ
ఆ వీధులు
ఆ జనాలు
ఆ బడి
నేటికీ ఒ జ్ఞాపకంగా
తోలి అభ్యసనం కమనీయ జ్ఞాపకంగా
జ్ఞాపకాల దొంతరలు మనసు పొరల్లో
కాలం గడిచేకొద్ది
కరిగిపోయిన జ్ఞాపకాలెన్నో
కాలప్రవాహాన్ని తట్టుకొని
నిలిచిన జ్ఞాపకాలెన్నో
యవ్వనపు పరువాల
ప్రణయాల జ్ఞాపకాలు
మనిషి జీవితంలో
మరువలేని జ్ఞాపకాలేగా!
నడి ఈడులో బాధ్యతల బరువులో
జ్ఞాపకం స్వల్పకాలికమేగా!
జీవిత చరమాంకంలో
సక్రియలకన్న
జ్ఞాపకం ఒక మధుర సంతకం
చేదు జ్ఞాపకాలో
మధురఫల రస గుళికలో
జీవితమంతా నిలిచిపోయేవి
స్మృతులేగా!.



– లక్ష్మారెడ్డి పసుల

### పూలు!

జ్ఞాపకాలు
సిరాతో రాసిన లేఖలు కొందరికి!
గుండెలో గునపాలు!
ఎదనుచీల్చే బాకులు మరెందరికో!
మర్చిపోతే మంచిది!
కుమిలితే ఏముంది?.
బాల్యం లో జ్ఞాపకాలు
పొగడపూలదండలు!
యవ్వనంలో
మొగలిపూల రేకులు!?
మరుమల్లెల దొంతరలు!
విరబూసిన బంతి చేమంతులు
తామరాకుపై తుషార బిందువులు!.
వృద్ధాప్యంలో
మతిమరుపు ముసుగులో
రాలిపోయే పండుటాకుల కన్నీటి చుక్కలు!
మెదడు పొరల్లో దాగిన రాక్షసిబొగ్గు!.
ఫోటోల ఆల్బంను చూస్తూ
బోసిగా ఉన్న గూడు!
కన్నెత్తిచూడని రాబందులను
తల్చుకుంటూ
రోదించే తెగిన తీగలు!
మతి శృతిలేని మాటలు!.
స్మృతిచిహ్నాలుగా
అందమైన కట్టడాలు!?
వాటి పైపై అందాలకే
భ్రమసి మురిసే రోజులు!!
సమాధులకింద
రోదించే గుండెలు!?.
పొగిలి పొగిలి ఏడిస్తే
రోగాలకి సోపానాలు!
ఆవేదన పొగలు సెగలు!
ఒత్తిడి బతుకులో
జ్ఞాపకాల చిరునామా
తెలుసా మనకు!?
దైవస్మరణ తో
భూతాన్ని మరిచి
వర్తమానం లో బతుకు!
లేకుంటే జ్ఞాపకాల చితిలో
మనిషి కుమిలి కుమిలి చితుకు.

-ఎ.రాజ్యశ్రీ

### గుర్తుకొస్తున్న వేళ...

ఆనాటి గుర్తులు
అనుభూతుల తట్టలు
అనుభవాల గుట్టలు
తెరలు తెరల యాదులు
పల్లె అందాలు
పెంకుటిల్లు చందం
అనురాగాల నిలయం
అనుబంధాల వలయం!!.
వానాకాలంలో వంట
అమ్మకెంతో తంటా
కట్టెలపొయ్యి
పచ్చిగా నానిపోయి
మండనని మొండికేస్తే
చెప్పలేని పాట్లు
అమ్మ పడే కుస్తీ
పదిమంది పిల్లలతో
పదుతున్న నానాతంటా!.
పండుగ దినాల్లో
ఊర్లో కలివిడి తనం
చెరువులో పూలతేరు
బతుకమ్మ పాటల జోరు
ఆడవాళ్ల ఆటల తీరు
అప్పటి తీరే వేరు!!.
విద్యుత్ దీపాలు లేక
చిన్న గాజు బుడ్డి దీపం వెలుగులో
అమ్మ వంట
ముక్కాలి పీట మీద కందిలి
వరండాలో పిల్లల చదువులు
తలచుకుంటే ఆ నాటి స్థితి
కలలోను మరువలేని దుస్థితి!!
చెరువులో బావిలో నీరు
దూరప్రాంతం నుండి మోసుకొచ్చే తీరు
వ్యాయామానికి వారసులు
ఆరోగ్యమే మహాభాగ్యం!!.
వాకిట్లో పచ్చని పెండ నీళ్లు
ఎర్రని జాజుతో అలంకారం
ముత్యాల ముగ్గుతో అందం
గుండెలో కొలువైన నాటి ప్రభ
వెలవెల పోతుంది నేటి వేళ!!
చరవాణిలో చదువులు నేడు
వసతులన్నీ భేష్
స్విచ్ నొక్కితే వెలుతురు
అయినా చదువులో బేకారు
ఆటపాటకు దూరం
నడక నాస్తి
జబ్బులు జాస్తి!!.
పాత జ్ఞాపకాల మూట
విప్పుతున్న కొద్దీ ఆనందాల తోట
పచ్చని చెట్లతో దోస్తీ
పుస్తకాలతో కుస్తీ
ఆట పాటల్లో మేటి
రావులే ఆనాటి రోజులు
తలచిన కొద్దీ మది పులకించు!!.



– డా.చీదెళ్ళ సీతాలక్ష్మి

### గతిలో గురుతు

జీవన గతిలో
దేవుడు చేసిన
మాంసపు ముద్దల
ఆకృతులు!
బంధుత్వం!
బంధాలు!
బాంధవ్యాలు!
బాధ్యతలు!
శతృత్వం!
మమకారం!
అసూయా ద్వేషం!
మానవత్వం!
కలిగలిపి
సాగిపోయే
చిత్రమైన
మనుషుల లోకములో
జ్ఞాపకాల ఊసులెన్నో!!
మధురమైనవి కొన్ని!
విరహమైనవి కొన్ని!
గాయాలు చేసే శూలాలు కొన్ని!
తొలగని దొంతరలు మరికొన్ని!
జ్ఞాపకాలతో
ప్రాణం పోసుకుని
మనుగడించే జీవితాలు!
జ్ఞాపకాల అగ్గిలో
బూడిదయ్యే బ్రతుకులు!
జ్ఞాపకానికి
ఒక శిల శిల్పమై
చరిత్రలో నిలిచిపోవచ్చు!
పాలరాతి కట్టడమై
సజీవ జ్ఞాపకం కావొచ్చు!
అడుగడుగునా బొమ్మలై
మాయని గురుతులై
స్పృశించవచ్చు!!
జ్ఞాపకం!
ఒక స్మారకం!
స్ఫూర్తికి సూచికం!!
ఊతమదే!
ప్రాణం తీసే ఆయుధమూ అదే!!.



-జె.నరసింహారావు

### మధుర జ్ఞాపకం

సూర్యోదయం మొదలు
ఎన్నో ఎన్నెన్నో జ్ఞాపకాలు
జ్ఞానం తెలిసింది మొదలు
మంచి చెడుల బేరీజు
మనసులో ఎన్నో మరపురాని
మరువ లేని జ్ఞాపక తోరణాలు
బాల్యం అంతా
ఆటల మాటల పదబంధాలు
పెద్దల ప్రేమ
అను బంధాలస్థితిలో
ఎన్నో వేడుకలు
విచిత్ర వినూత్న సృష్టి
మానవ జీవిత కాలం.
బాల్యం లో స్నేహితుల జ్ఞాపకాలు
యవ్వనంలో కాలేజి జ్ఞాపకాలు
ఉద్యోగం కుటుంబంలో
ఎన్నో వ్యాపకాలు
పందిరిలో జ్ఞాపకాలు మరుగున పడి
కర్తవ్య నిర్వహణలో
కుటుంబ బాధ్యతల్లో
జ్ఞాపకాల దొంతరలు
మరుగున పడినా
కొన్ని మధుర జ్ఞాపకాలు
సదా ఎన్నో భావాలు
జీవితకాలం మనలో శాశ్వతం.



-నారుమంచి వాణీప్రభాకరి

### అమూల్యం

సుదీర్ఘ జీవిత ప్రయాణంలో
జ్ఞాపకాలు అమూల్యమైనవి
శుభ అశుభ కార్యక్రమాలలో
జ్ఞాపకాలను పెనవేసుకోను
జ్ఞాపికలను అందిస్తుంటారు
అన్నిరంగాల్లో జ్ఞాపకాలే
అభివృద్ధికి కొలమానాలు
పరీక్షలలో రాణించాలన్నా
మంచి ఉద్యోగం రావాలన్నా
చదివింది జ్ఞాపకం ఉండాలి
ఎదుటి వారిని పేరుతో పిలిస్తే
అంబరమంటే సంబరం
మధుర జ్ఞాపకాలను చెబితే
అమిత ఆనందం
జ్ఞాపకాలను మరిస్తే
మతిమరపు వాడంటారు
అతి మతి మరపు
మనషికి ప్రమాదాలు తెచ్చు
జ్ఞాపకం ఉంటేనే మేలుచేకూర్చు
మంచి జ్ఞాపకాలను మదిలో
పదిలంగా దాచుకోవాలి
చెడు జ్ఞాపకాలను
వేగిరమే వదిలివేయాలి
చిన్ననాటి మంచి జ్ఞాపకాలు
మధురానుభూతిని కల్పించు
ఛేదు జ్ఞాపకాలు
విషాదాన్ని మిగుల్చు
జ్ఞాపకాలు బంధాలను పెంచు
అనుబంధాలను పెంపొందించు
నడిచే దారైనా
చేసే పనైనా
జ్ఞాపకం ఉండి తీరాలి
పనులు ప్రయాణాలు
సుఃఖవంతం
జ్ఞాపకాలను నెమరువేసుకునేందుకు
సుధీర్ఘ ఆలోచనలు
జ్ఞాపకాలు మెదడులో
నిక్షిప్తం
అవసరానికి బహిర్గతం
రాలేదంటే ఇబ్బందులు
జ్ఞాపకం జ్ఞానార్జనకు మూలం
వ్యక్తి ప్రగతికి ఆధారం
మంచి జ్ఞాపకాలను దాచుకుని
చేడు వాటికి తిలోదకాలిస్తూ
మంచి మనుషులుగా బతుకుదాం.



-గుండం మోహన్ రెడ్డి

### చిరకాలపు జ్ఞాపకాలు

అరుణారుణ కిరణాల్లా
నవోదయ ఉషస్సులా నిలిచిపోయే
జ్ఞాపకాలు చిన్న తనంలో
ఆడుకునే స్నేహితులు ఆత్మ బంధాలు.
మధుర మైన జ్ఞాపకాలు
చిన్న తనపు చిలిపి చేష్టలు
కోతిముచ్చుల కొంటెతనం.
ఆనందం చిగురింత చిరునవ్వుగా
ఆనందమై నిలిచిన మనసులో
ఉల్లాసం కళ్లలో
ఆనందమే గిల్లి దండ ఆటలు
కబడ్డి కొక్కోలు అపురూపాలు.
బంధాలను మరువలేక
కబుర్లతో కాలక్షేపం చేసిన
గుర్తులెన్నో
జ్ఞాపకాల్లో నిలిచాయి.



-వి.సంధ్యా రాణి

### భద్రంగా దాచుకుందాం

మనిషి జీవితమే జ్ఞాపకాల మయం
కొన్ని సంతోషకరం
కొన్ని దుఃఖభరితం
కొందరిలో ఆనంద జ్ఞాపకాలు
మరికొందరిలో విషాద విచార వేదనలు
అన్నిటినీ సమానంగా స్వీకరించేవారే
స్థితప్రజ్ఞులైన రోల్ మోడల్స్.
జ్ఞాపకాల దొంతరలో
కొన్ని స్వయం సిద్ధం
మరికొన్ని
బంధువులు స్నేహితుల మయం
ఇంకొన్ని వృత్తి వ్యాపారాల దర్పణం
ఇటీవల పెరిగింది
ఆన్ లైన్ మోసాల మాయాజాలం.
ఎలాంటి జ్ఞాపకాలకైనా
గుర్తులు మనసొక్కటే కాదు
ఫోటోలు ప్రదేశాలు వస్తువులు
వివిధ సందర్భాల జ్ఞాపికలు కూడా.
ఏమైనా విషాద సందర్భ జ్ఞాపకాలను మరిచిపోదాం
గుర్తొచ్చినపుడు వేరే వ్యాపకాలలో మునిగిపోదాం
సంతోష జ్ఞాపకాలు తరచుగా తరిచి చూసుకుందాం
గుండె గదుల్లో భద్రంగా దాచుకుందాం.



-నాగిరెడ్డి అరుణ జ్యోతి

---

# హనుమాన్ చాలీసా మొగ్గలు ఆవిష్కరణ



పాలమూరు జిల్లాకు చెందిన కె.పాండురంగ విఠల్ మొగ్గలు ప్రక్రియలో రచించిన "హనుమాన్ చాలీసా"ను ప్రముఖ కవి, రచయిత కమలేకర్ డాగోజిరావు ఆవిష్కరించారు. మే 25 న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పాలమూరు పట్టణంలో గల ధనలక్ష్మి కావనీలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ఆవిష్కర్తగా విచ్చేసిఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుని లేని గ్రామం దేశంలో ఎక్కడా ఉండదన్నారు. అలాగే ప్రతిరోజూ హనుమాన్ చాలీసా ప్రతి ఒక్కరూ పఠిస్తుంటారన్నారు. హిందీలో గోస్వామి తులసీదాసు రచించిన "రామచరితమానస్" పుస్తకంలో హనుమాన్ చాలీసా ఉంటుందన్నారు. ఈ హనుమాన్ చాలీసా ప్రాముఖ్యత చాలా గొప్పదన్నారు. ఇది ఒక మంత్రంగా అందరికీ కనిపిస్తున్నా ప్రతి అక్షరంలో బీజాక్షరాలుంటాయన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఏలినాటి శనిదశ ఉంటుందని, దాని నివారణ కోసం ఈ హనుమాన్ చాలీసాను పఠిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ మొగ్గల ప్రక్రియలో హనుమాన్ చాలీసాను పాండురంగ విఠల్ రాయడం గొప్ప విషయమన్నారు. నిరంతరం రచనలు చేస్తున్న పాండురంగ విఠల్ రామాయణాన్ని కూడా మొగ్గల ప్రక్రియలో రచించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వార్డు కౌన్సిలర్ పుల్ల నీరజా విఠల్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ చాలీసా పుస్తకాన్ని ఆవిష్కరించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయస్వామి కమిటీ సభ్యులు బుచ్చిరెడ్డి, బాస రామస్వామి, బాస విజయలక్ష్మి, ప్రముఖ కవులు విరజాజి రామిరెడ్డి, కమలేకర్ శ్యాంప్రసాద్ రావు, బోల యాదయ్య, సృజామి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా-బంగ్లాదేశ్ మధ్య మరో ట్రైన్ - ప్రారంభించిన ఇరు దేశాల మంత్రులు

హైదరాబాద్, జూన్ 1:కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్,బంగ్లాదేశ్ రైల్వే మంత్రి మహ్మద్ నూరుల్ ఇస్లాం సుజోన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ..ఇండియా-బంగ్లాదేశ్ ల మధ్య మరో ట్రైన్ ని ప్రారంభించారు. ప్రస్తుతం ప్రారంభించిన 'మిటాలి' ఎక్స్ ప్రెస్ ఇరు దేశాల మధ్య మూడో రైలు. పశ్చిమ బెంగాల్ లోని న్యూ జల్పాయ్ గురి, బంగ్లాదేశ్ రాజధాని ఢాకా కంటోన్మెంట్ మధ్య ఈ రైలు ప్రయాణిస్తుంది. భారత్ లోని పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ కు వారసత్వ, వాణిజ్య, వ్యాపార సంబంధాలు ఉన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు.రోనా వల్ల గత రెండేళ్ల నుంచి భారత్ నుంచి బంగ్లాదేశ్ కు మధ్య రైళ్లను రద్దు చేశారు. అయితే ఇటీవల మళ్లీ రెండు రైళ్లను పునరుద్ధరించారు. బంధన్ ఎక్స్ ప్రెస్, మైత్రీ ఎక్స్ ప్రెస్ లను తిరిగి ప్రారంభించారు. బంధన్ ఎక్స్ ప్రెస్ కోల్ కత్తా , బంగ్లా దేశ్ కుల్నా మధ్య ప్రయాణిస్తుంది. మైత్రి ఎక్స్ ప్రెస్ కోల్ కతా, బంగ్లాదేశ్.. ఢాకాల మధ్య ప్రయాణిస్తుంది.

---

### పువ్వు పాఠాలు

పువ్వు! పువ్వు!
ఏం పువ్వు?
మల్లెపువ్వు
సువాసనలతో
పదుగురిని పలకరించమనే పువ్వు
పువ్వు! పువ్వు!
ఏం పువ్వు?
బంతి పువ్వు
రేకులన్నీ కలుపుకుంటూ
కలిసి ఉంటే కలదు అందమనే పువ్వు
పువ్వు! పువ్వు
ఏం పువ్వు!
పొద్దు తిరుగుడు పువ్వు
సూర్యుని చుట్టూ తిరుగుతూ
మంచి నైపే నడవమనే పువ్వు



-యలమర్తి అనూరాధ
చరవాణి:9247260206

### స్నేహరేఖ

కర్తవ్య నిర్వహణలో వెనుకడుగు వేయ నివ్వదు – నీ స్నేహరేఖ
కార్య సాధనలో అమూల్యం – నీ స్నేహరేఖ
కల్పిత కథలు చెప్ప నివ్వనిది – నీ స్నేహరేఖ
కల్పతరువు లా అలరిస్తుంది – నీ స్నేహరేఖ.

కండ్లు లేని వారిని కూడా – నీకు నేనున్నానుగా అని చేరదీస్తుంది – నీ స్నేహరేఖ
కమ్మని ధ్యాస – శ్వాసలతో తోడుగా వుంటుంది – నీ స్నేహరేఖ
కలసి నవ్వుతూ – కాని పన్లు చేయనివ్వదు – నీ స్నేహరేఖ
నీ వుంటే వేరే కనులెందుకులా కాపాడుతుంది – నీ స్నేహరేఖ

కస్తూరి తిలకంలా అలరిస్తుంది – నీ స్నేహరేఖ
కలగలుపుగా వుంటుంది – నీ స్నేహరేఖ
కమ్మని కబుర్లు చెబుతూ – కాని పన్లు చేయనివ్వదు – నీ స్నేహరేఖ
కలకాలం – నీ కంటే వేరే బ్రతుకెందుకు లా వుంటుంది – నీ స్నేహరేఖ.

కల్మషమే లేనిది – నీ స్నేహరేఖ
కమనీయంగా ఉండేది – నీ స్నేహరేఖ
కరుణ తొణికిన కనుల పారవశ్యపు పట్టుకొమ్మ – నీ స్నేహరేఖ
కలిమి కన్నా – చెలిమి మిన్నలా అలరించే –
ఆత్మీయరేఖ – నీ స్నేహరేఖ



-లంకా వెంకట సుబ్రహ్మణ్యం
సెల్: 94404 48650

ప్రరవే ప్రచురణలు
ఆధునిక మహిళ చరిత్రను పునర్లిఖిస్తుంది
ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక
జిజ్ఞాసా వేదిక
సంయుక్త ఆధ్వర్యంలో
స్త్రీవాద సిద్ధాంతం - సాహిత్య విమర్శ
అంతర్జాల సమావేశాల పరంపర-16
అంశం
స్త్రీవాద సిద్ధాంత నిర్మాతలు - ల్యూస్ ఇరిగారే -1930-
అధ్యక్షత : పి. రాజ్యలక్ష్మి
వక్త : కళ్యాణి ఎస్.జె
చర్చ ప్రారంభకులు : జిలుకర శ్రీనివాస్
సమన్వయకర్త : పి. శ్రీలక్ష్మి
తేదీ : 5-6-2022 ఆదివారం ఉదయం 11 గం।।లకు
Zoom ID : 8254545523
Password : PRARAVERKS

ఆహ్వానం
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
వాసా ఫౌండేషన్
ప్రముఖ రచయిత్రి
డా।। వాసా ప్రభావతి శాస్త్రి జయంతి సందర్భంగా
ప్రముఖ రచయిత్రి డా।। ముక్తేవి భారతి గారికి
డా।। వాసా ప్రభావతి జీవిత సాఫల్య గురు పురస్కారం
ప్రముఖ సాహితీ వేత్త శ్రీ శలాక రఘునాథ శర్మ గారికి
డా।। వాసా ప్రభావతి జీవిత సాఫల్య సాహితీ పురస్కారం - బహూకరణ
తేది: సోమవారం 6 జూన్, 2022 సా।। 6 గంటలకు
శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్
ముఖ్యఅతిథి : డా।। కె.వి. రమణ ఐ.ఎ.ఎస్. (వి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
సభాప్రారంభం : శ్రీమతి యం. శైలజాసుమన్, విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఆకాశవాణి
అధ్యక్షులు : డా।। వోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీ వేత్త
గౌరవ అతిథి : శ్రీమతి శైలజమిత్ర, ప్రముఖ రచయిత్రి
ఆత్మీయ అతిథులు : శ్రీ గుడిపాటి వెంకటేశ్వర్లు, సంపాదకులు, పాలపిట్ట
శ్రీ పొత్తూరి సుబ్బారావు, సంపాదకులు, సాహితీ కిరణం
డా।। వాసా ప్రభావతి స్మారక కవితల, కథల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం
సాంస్కృతిక కార్యక్రమం: వాసా ప్రభావతి లలిత గీతాల విభావరి
సంగీత దర్శకత్వం : శ్రీ విన్నకోట మురళీకృష్ణ
గాయనీ గాయకులు : శ్రీ కె.ఎస్.ఆర్. మూర్తి - శ్రీ చంద్రతేజ - శ్రీమతి వి. శశికళ స్వామి - నిఖిత గూడూరు
డా।। ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (వి), అధ్యక్షులు, కిన్నెర
మద్దాళి రఘురామ్, కార్యదర్శి, కిన్నెర
డా।। వాసా ప్రకాశ్ - జె. మీనాక్షి
వ్యవస్థాపకులు, వాసా ఫౌండేషన్

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com